UNIVERSAL
LIBRARY
OU_206138
UNIVERSAL
LIBRARY

OUP—730—28-4-81—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T3948 S
894B

Accession No. T4276

Author

Title

This book should be returned on or before the date last marked below

Text Book

(క్రీ. పూ. 2000. క్రీ. శ. 1955)

విమర్శనము

# అస్పృశ్యతా నివారణము

(భారత రాజ్యాంగ చట్టము)

ఆచరణవిధి

# ఋజ్జకథ


రచయిత :

పండిత శ్రీ ఓ. సుబ్బరాయశర్మ

ప్రధానాంధ్రాధ్యాపకులు, ప్రభుత్వోన్నత విద్యాలయము

సుల్తాను బజారు, హైదరాబాదు.





ప్రకాశకులు :

ఆదిహిందూ సాంఘిక సేవాసమితి

ప్రచారకశాఖ, హైదరాబాదు.




కాపీరైటు రిజిష్టర్డు ]


[ వెల అణాలు


*All Rights Reserved with the Publishers.*

సర్వస్వామ్యములు ప్రకాశకులవి. ఇందలి ఏ
భాగములుగాని, ఏవిధముగాను ముద్రింపరాదు.

# తొలిపలుకు



"పద్మభూషణ"
ఆంధ్రపితామహ

పండిత వర్యులగు శ్రీ ఓగిరాల సుబ్బారావు గారిచే రచింపబడిన "అస్పృశ్యతా నివారణము" అను నీ బుఱ్ఱ కథకు తొలిపలుకు వ్రాయుమని శాసన సభ్యులగు శ్రీ గౌతమగారు నేడే నన్ను కోరియుండిరి. చాల కాలమువరకు ప్రజాహిత కార్య నిర్వహణమునందు నాకు సహచరుడుగా నుండిన కీ. శే. భాగ్యరెడ్డివర్మగారి పుత్రుడగు నీ యువ కార్యకర్తయందు నాకు మొదటినుండియుగల యాదరభావమువలన, సంగ్రహముగ నీ తొలిపలు కును వ్రాయనియ్య కొంటిని.

నేటి కాలమున 'బుఱ్ఱకథ' లను పేర వెడలుచున్న ఆంధ్రవాఙ్మయములో నీ పుస్తకమునకు, పలుకారణములవలన, ప్రత్యేక గౌరవము కలదు, దీనిలో అతి పురాతన కాలమునుండి ఇప్పటి వరకు భారతదేశమున ఆదిమవాసు లనుభవించిన వివిధదశలను, విపత్తులను దొలగించి వారిని ఉన్నత సాంఘిక స్థితికి గొనుపోవుటకు మహానుభావులగు వారు చేసిన ప్రయత్నములను, గ్రంథకర్తగారు చారిత్రిక దృక్పథమున సమీక్షించి చూపిరి. ఇంతటి విమర్శనా దృష్టితో రచింపబడిన బుఱ్ఱకథ మరియొకటి చదివినట్లు నాకు జ్ఞాపకములేదు. దీని రచించుటలో శ్రీ సుబ్బారావుగారి పరిశ్రమయొక్క బాహుళ్యము స్పష్టముగా గానవచ్చుచున్నది. ఇందునకు వీరు ప్రశంసార్హులు. చారిత్రికాంశముల నిర్ధారణయందు ఒక్కొకచో అభిప్రాయ భేదములకు తావుండవచ్చును. అయినను, మనదేశమున, చిరకాలము నుండి పలుబాధలకు గురియైన జాతులను అస్పృశ్యతనుండి విముక్తుల జేయుట నవభారత నిర్మాణమున కత్యంతావశ్యక మను నంశమును, భారత ప్రభుత్వవిధాన ప్రాముఖ్యమును దృష్టియందుంచుకొని పూజ్యులగు గ్రంథకర్తగారు సల్పినకృషి మెచ్చుకొన దగినదనుట నిశ్చయము.

శ్రీ గౌతమగారు వారము దినములలో రాబోవుచున్న భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భమున ఈ బుఱ్ఱకథను ప్రకటింపబూనుట చాల యోగ్యమైనపని. వీరిని నేను మనఃపూర్వకముగ నభినందించుచు, ఈ బుఱ్ఱకథకు విశేషవ్యాప్తి ఆంధ్రదేశమునందు లభించునని ఆశించుచున్నాను.

"ఆంధ్ర కుటీరము"
హైదరాబాదు.
9—9—1955

మాడపాటి హనుమంతరావు

# విషయ సూచిక


శ్రీ మా॥ హనుమంతరావుగారి తొలిపలుకు

- రచయిత శ్రీ ఓ. సుబ్బారావుగారి నివేదనము .... 1-4
- పూర్వచరిత్ర-విమర్శనము ... 1
- వర్ణాంతర వివాహాలు-సంకర జాతులు-ధర్మశాస్త్రాలు ... 16
- కులాల పెంపు—అస్పృశ్యతా ప్రాబల్యం .... 20
- చండాల అస్పృశ్యతావాద ఖండనము ... 23
- నిజమైన అస్పృశ్యతా మూలచరిత్ర .... 32
- కర్మ చండాలురు .... 37
- శ్రీ మచ్ఛంకరాచార్య చండాలరూప శంకరదేవుల సంవాదము .... 43
- ప్రవక్తలు—అస్పృశ్యత . . 50
- మహాత్మా గాంధి-అస్పృశ్యత .... 53
- అస్పృశ్యాచరణ-శిక్షాస్మృతి . 57
- భారత రాజ్యాంగ చట్టము .... 58
- సవర్ణులకు హితమైన హెచ్చరిక .... 59
- సనాతనుల శంకలు—సమాధానములు .. 60
- సవర్ణుల కర్తవ్యం ... 62
- హరిజనులు-దేవాలయ ప్రవేశార్హత . 65
- మాలవ్యా-గాంధి . 68
- శ్రీరామానుజ దేశికులు—దేవాలయ ప్రవేశాధికార ప్రదానం . . 69
- పూర్వ దురాచారాల సంస్కరణ .... 71

# తప్పొప్పుల పట్టిక

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 3 | 23 | నిర్మాణంబొనరించన్ | నిర్మాణంబొనరించె౯ |
| 5 | 2 | పాదుక | పాతుకొని |
| 5 | 8 | పాదుకపోయి | పాతుకొనిపోయి |
| 5 | 13 | ని బుర్రకథను | నీ బుర్రకథను |
| 6 | 1 | రూపు | రూపుమాపుదాం |
| 6 | 19 | తెల్చాలి | తేల్చాలి |
| 7 | 15 | అచ్చేద్యమైన | అచ్ఛేద్యమైన |
| 17 | 3 | జరుపుకొంటూండెవారు | జరుపుకొంటూండేవారు |
| 20 | 8 | తప్పుచేసి | తప్పుచేసియు |
| 42 | 12 | నానార్ధలు | నానార్ధాలు |
| 42 | 12-13 | చందాలకులారమే | చండాలకులార్ధమే |
| 42 | (చివరి పంక్తి) | ఆనాడే దేశంలోని అస్పృశ్యతా నివారణమేల పూర్తిగా సమూలంగా కాలేదో చెప్పు. | ఆనాడే దేశంలోని అస్పృశ్యత, పూర్తిగా, సమూలంగా ఏల నివారణ కాలేదో చెప్పు. |
| 47 | 16 | పొమ్మంటీ | పొమ్మంటీ |
| 48 | 14 | భ్రాంతివలనాం | భ్రాంతివలనా |
| 49 | 14 | సుషుస్తి | సుషుప్తి |
| 50 | 8 | ఉపదెసించిన | ఉపదేశించిన |
| 58 | 19 | సిషదము | నిషిద్ధము |
| 67 | 14 | మూర్త్యోపాసన | మూర్త్యోపాసన |
| 67 | 21 | నిషెధాలు | నిషేధాలు |
| 67 | 23 | ప్రవేశముద్దెశింపబడెరా | ప్రవేశముద్దేశింపబడెరా |
| 67 | 24 | అదెవాలయ | ఆ దేవాలయ |
| 67 | 25 | నిషెధంబులన్ | నిషేధంబులన్ |

# నివేదనము

ఈ నివేదనమునకు ప్రారంభమున, సుప్రసిద్ధ ప్రజానాయకులైన కీ॥ శే॥ శ్రీ భాగ్యరెడ్డి వర్మగారిని స్మరింపవలసి వస్తుంది. అస్పృశ్యతా విషయములో – అస్పృశ్యులు తమ హక్కు నుద్ఘాటించుటకు బదులు, సవర్ణ హిందువులయిన వారికి తన్నివారణకై హృదయ పరివర్తనము గలిగించుటయందు శ్రీ వర్మగారికి చాల విశ్వాసముండి యుండెను, కాని, మూఢనమ్మకములు గల అనేక సవర్ణుల ప్రహారప్రవర్తన వలన, శ్రీవర్మగారు తుదికి నిరాశచెంది, తమ యుదారాశయమును శుద్ధ రాజకీయముల ద్వారానైనా, సాధింప బూనుకొనిరి. రెండవ రౌండు టేబిల్ కాన్ఫరెన్సు రోజులలో, 1931 లో. లక్నో నగరమున జరిగిన 'అఖిల భారత నిమ్నజాతుల రాజకీయ మహాసభ-- ప్రత్యేక సమావేశమునందు, శ్రీ భాగ్యరెడ్డివర్మగారి అధ్యక్షతలో ఆమోదింపబడిన తీర్మానములు – అస్పృశ్యులుగా జేయబడిన వారియందు సవర్ణ హిందువులు చూపుచూవచ్చిన నిరాదరణకు ప్రతీకారములే. ఈయుద్యమమును కార్యరూపమునకుదెచ్చిన ప్రథములు ఈమహాశయులే.

శ్రీ భాగ్యరెడ్డివర్మగారితో, దాదాపు 25 ఏండ్ల క్రితము అస్పృశ్యతా పీడనుగూర్చి చర్చించు నవకాశము నాకు తరచుగా గలుగుచుండేది. ఇప్పుడు, వారి పుత్రులు, ఆదిహిందూ సా॥ సేవాసమితి, గౌ॥ కార్యదర్శి యగు, శ్రీ మా॥ భా॥ గౌతమ గారు అస్పృశ్యతా నివారణ నిమిత్తమై 'భారతదేశ ఆదిమనివాసుల చరిత్ర'ను, 'బుర్రకథా' రూపమున నాచే రచింపజేసినారు, తెలుగు దేశమున ఈనాడు బుర్రకథ యనునది మిక్కిలి ప్రజారంజకమై ప్రచారముద్వారా ప్రజాసామాన్యముయొక్క హృదయమునకు దాకునట్లు ప్రబోధించుటకు అనువైన వినోద సారస్వతముగా నున్నది.

అస్పృశ్యతా నివారణ సమస్యనుగూర్చి, సత్యమార్గాన్వేషణమున కంకితుడనై నేను పరిశ్రమించి రచించిన, గుణదోష వివేచకమైన విమర్శనమే యీగేయకావ్యము. ఇది, నేటి భారతజాతిని సంఘటితపరచి దృఢతరముగా జేయుటకు నేడత్యంతావశ్యకమై యున్నదని నానమ్మకము.

ఈ గేయము, ఈ భూఖండముయొక్క ప్రాచీన కాలమునుండి-నేటిగాంధీయుగము వరకు గల ఆదిమనివాసుల చరిత్రయొక్క సింహావలోకనము. అందువల్ల, క్రమముగాను క్లుప్తముగాను విషయవిభాగముచేసి, లభ్యమయినంత వరకు ఋగ్వేదము మొదలుకొని శ్రీ గాంధీ ప్రబోధముల దనుక, అవసరమని తోచినపట్ల, అనేక ప్రమాణ గ్రంథవాక్యముల నుదహరించితిని. సనాతనులమను పెద్దలకును, వారినే అంధప్రాయముగా అనుకరించు ప్రాతనమ్మకములు గల సోదర ప్రజానీకమునకును–నేటికిని ఆభాసమై పీడాకరమై యున్న అస్పృశ్యతాచరణను గూర్చిన అన్యాయమును కీడును-హృదయములకు నాటుకొను

నట్లు. సప్రమాణముగా నచ్చచెప్పి ఈ సాహసమునకే నెంతయుక్షంతవ్యుడను. వారి మతు లను సంస్కరించుటకై ప్రత్యేకముగా నీగేయ కావ్యముద్దేశింపబడినది.

లోతుగా వేళ్ళు పారుకొనిపోయిన యీ బండ విషయముపై రచన చేయుట యనిన, నిజముగా అత్యంత సాహసమే. అయినను, సాధ్యమయినంత వరకు, సంది గ్ధముగాకుండ, వినువారికి స్పష్టముగను తేటతెల్లముగ నుండుటకును, విషయ పిపాసు పులగు పఠితలకు యథార్థముగాను, నగ్న సత్యముగాను ఉందుటకును నాయోపినంతవరకు ప్రయత్నించితిని.

అంటరానితనమును తొలగించుటకు, వ్యతిరేకించు సవర్ణ హిందూసోదరులును, కొంపమునిగిపోవునట్లు గోలపెట్టు శిష్టసనాతన సోదరులును, చిరకాలమునుండి-అగేపనిగా తెచ్చిపెట్టుచూ వచ్చిన ప్రతిబంధకములను, చేయుచున్న ఆక్షేపణలను మనస్సులో నుంచుకొని—అట్టి శంకలన్నిటిని సమూలముగా నివారించుటకై ముఖ్యప్రమాణ గ్రంథ వాక్యములను అవసరమని తోచిన ఘట్టములందెల్లను ఉదహరించు పద్ధతిని అవలంభించి ఈ గ్రంథమును సిద్ధముచేయ సాహసించితిని.

ఇందువచ్చు ముఖ్య విషయము లివి:—

1. సవర్ణుల విధి నిషేధములకంటెను, వర్ణవ్యవస్థకంటెను, తపస్సు యొక్కయు సచ్ఛీ లము యొక్కయు విశిష్టతను ప్రబోధించిన పూర్వభక్తులు, సాధువులు, ప్రవక్తలు, యోగులు, ఆచార్యులు, సంస్కర్తలు మున్నగు వారి దివ్య నామస్మరణము.

2. సృష్టిసత్యము—సర్వమహాత్మల ఏకత్వము-సర్వసమానత్వము—ఏకమానవత్వము.

3. ఈ భూఖండ మందలి ఆదిమనివాసులను 'అనార్యుల'కును—ఆర్యులకును జరుగుచూ వచ్చిన దాదాపు వెయ్యేండ్లయుద్ధము; సంపూర్ణాపజయము పొందియు ఋగ్వేద ఋషులచే "దస్యులు" మున్నగు నీచనామములతో సంబోధింపబడియు వెయ్యేండ్లు అడుగడుగునకును పరులగు ఆర్యుల నెదుర్కొనుచు హోరాహోరి పోరాడిన ఆదిమనివాసుల అనుపమాన మాతృదేశభక్తి.

4. ఋషులు-కులతత్వ శూన్యత; తపస్సు—యోగ్యత—వీని ప్రాముఖ్యత

5. చాతుర్వర్ణవ్యవస్థ-వర్ణసాంకర్య స్థితిగతులు-పంచమ వర్ణముపేరు ఆర్య గ్రంథము లందెచ్చటను కానరాకుండుట.

6. మనుస్మృతి—అనులోమ ప్రతిలోమ వ్యభిచార పద్ధతులను భావించుకొని, అంటతగిన వారు (స్పృశ్యులు). అంటదగనివారు (అస్పృశ్యులు) అని విభాగము చేయుట-

తద్విమర్శనము-తీవ్రఖండనము. మనస్మృతీ స్వవచన వ్యాఘాతము-శ్లోకోదాహరణము-తద్విమర్శనము,

7. చారిత్రకముగా, చండాల శబ్దార్థము-(చండ+ఆలః)-ఆదిహిందువులగు'అనార్యులు' చండతర యుద్ధముచేసి ఆర్యులచే 'చండాలుర'ని పేర్కొనబడి గ్రంధములకెక్కుట పురాణములలో కల్పిత కధల అర్థికలు.

8. ఆధునికకాలపు 'చండాల పదము'-దాని యిప్పటి యర్థము భావమునుబట్టి నిజమైన చండాలురెవరు? తద్వివరణము-ప్రమాణవాక్యోదాహరణములు.

9 చండాలపదనానార్థాలు-చండాల బ్రాహ్మణులు-నిఘంటు ప్రమాణాలు.

10. అస్పృశ్యతనుగూర్చి, మాయా చండాల రూపధారియగు కాశీవిశ్వేశ్వరునకును, మహాప్రవక్తయైన ఆదిశంకరాచార్యులకును జరిగిన సంవాదము.-

శంకరాచార్యుల హృదయ పరివర్తనము – ఆత్మప్రబోధము - జ్ఞానముగల యోగ్యుడు చండాలుడేగాని. బ్రాహ్మణుడేగాని, తనకుగురువు అని శ్రీ శంకరాచార్యులు హృదయమునందు నిశ్చయించుకొని, "మనీషాపంచక" మను (5) శ్లోకములను ఆశువుగా చెప్పుట-ముఖ్య శ్లోకోదాహరణము తద్వ్యాఖ్య,

11, బుద్ధుని సర్వసమానత్వము-రామానుజాచార్యులు, మధ్వాచార్యులు, పండితా రామస్వామి, బసవేశ్వరుడు, రామమోహనరాయలు, చైతన్య మహాయోగి, తుకారామ్ బాబా, రామకృష్ణ పరమహంస, వివేకనందస్వామి, ఠాకుర్‌దాస్, మున్నగు మహాత్ములు భక్తులు అస్పృశ్యతా నివారణనుగూర్చి చెప్పిన ప్రబోధ వాక్యసారాంశములు.

12, భరతఖండమునుండి అంటరానితనమను దురాచారమును నిర్మూలించుటకై శ్రీ మహాత్మాగాంధి చేసిన తపస్సు-త్యాగములు-ఉపవాసములు-ప్రాయోపవేశములు-'దరిద్రనారాయణ'సేవ-అస్పృశ్యతను పాటించుచూ వచ్చిన సవర్ణులకు నియమించిన ప్రాయశ్చిత్తవిధులు-నిర్మాణకార్యక్రమము నందలి అస్పృశ్యతానివారణ ప్రాముఖ్యత.

13. సవర్ణహిందూ సోదరులు తప్పనిసరిగా నేటికైనా, హృదయములను మార్చుకొనవలసిన అవసరమును గూర్చి గ్రంథకర్తయొక్క విజ్ఞప్తి.

14, భారతరాజ్యాంగ చట్టము–అందలి 17 వ నిబంధన ప్రకారము అస్పృశ్యతా నివారణను గూర్చిన శాసనము-ఏరూపమునన్నైనను అస్పృశ్యతను పాటించు వారికి శాసనము ప్రకారము శిక్షలు,

15. పబ్లిక్ దేవాలయములలోనికి హరిజనుల ప్రవేశమునకు, నైతికముగాను, సాంఘిక ముగాను, న్యాయశాస్త్రి ప్రకారమును గలిగియున్న హక్కు.

16. పండిత మదనమోహనమాలవ్యాగారి పర్యవేక్షణక్రింద, భారతపిత సమక్షమున, ఆచార్యరుద్ర అధ్యక్షతను, శ్రీ కాశీక్షేత్రమున జరిగిన అఖిలభారత సనాతన ధర్మ మహా సభాతీర్మానములు.

17. రామానుజాచార్య జీవిత గ్రంథోదాహరణములు-పంచములుగా జేయబడిన మాల మాదిగలకు ఈ ఆచార్యులు తమ పవిత్ర జీవితములో ప్రసాదించిన హక్కులు, శాసనములు.

18. హరిజనులు పబ్లిక్ వైష్ణవదేవాలయములలోనికి స్వేచ్ఛగా ప్రవేశించు అర్హత సప్రమాణమ్ముతైన ఉదాహరణములు.

ఈ కావ్యముద్వారా, నా సోదర మానవుల పవిత్రోద్యమమునకై నాయొపిన సేవ జేయ, ఈ మహదవకాశమును నాకు గల్గించిన "ఆదిహిందూ సాంఘికసేవా సమితి" వారికి నాధన్యవాదములు. వారికి నేనెంతయు గృతజ్ఞుడను,

కల్పితమైన అస్పృశ్యతా భ్రమను హృదయ కుహరములనుండి నిర్మూలనము చేసికొని, వాగ్రూపమునను క్రియారూపమునను స్పృశ్యతను చరణకు తేవలయుననియు, నాశ్రమను సార్థక పరచుడనియు, సహృదయులగు నా సవర్ణ హిందూసోదరులకెల్లరకును, ప్రత్యేకముగా పెద్దలకు సనాతన మహాశయులకును, విధేయుడనై ఈ విజ్ఞప్తిని నివేదించుకొనుచున్నాను.

అస్పృశ్యతానివారణమస్తు

జైహింద్

ఇట్లు

ఓగిరాల సుబ్బారావు

తెలుగు పండితుడు, ప్రభుత్వ విద్యాశాఖ,

హైదరాబాదు-దక్షిణ

ది. 1-1-1955.

# అస్పృశ్యతా నివారణము

(మొదటి భాగము)

## పూర్వచరిత్ర — విమర్శనము.

## బుఱ్ఱ కథ

మ. ఒక సూర్యుండు సమస్తజీవులకుఁ, దానొక్కొక్కఁడై తోచు పో
లిక, నేదేవుఁడు సర్వకాలము మహాలీలన్ నిజోత్పన్న జ
న్యకదంబంబుల హృత్సరోరుహములన్, నానా విధానూన రూ
పకుఁడై యొప్పుచునుండు నట్టి హరినే ప్రార్థింతు శుద్ధుండనై.

(ఆంధ్ర మహాభాగవతము)

కథ:— తందానో తందానె తందనా తందనాన తానా తందానతాన

శ్రీగణేశునీ శ్రీభారతినీ చిత్తమందు దలచీ ,,
ఆదిదేవుడౌ సర్వేశ్వరునీ ఆత్మలోన నిలిపీ ,,
ఆదిశక్తియౌ మహంకాళిని అమితభక్తి గొలిచీ ,,
శ్రీకృష్ణార్జున సంవాదంబగు గీత నాత్మనెంచీ ,,
ఆ యరుంధతీమొదఁగు హరిజనయంబల స్మరియించీ,,
గౌతమవశిష్ఠ పరాశరాదుల ఘనముగ ప్రార్థించీ ,,
బుద్ధదేవునీ త్రిశరణంబులను బుద్ధిని భావించీ ,,
శంకర, రామానుజ దేశికులకు, సాగిలిపడిమ్రొక్కి ,,
పండితారాధ్య బసవేశ్వరులను భావమందు దలచీ ,,
తుక్కారాం, చైతన్య. రామకృష్ణులకు భక్తినలిపీ ,,
తిరుప్పణాళ్వార్ నందనారులకు శిరమువంచిమ్రొక్కి ,,
చొఖామేళ హరిదాస ఠాకురుకు జోహారులర్పించీ ,,

శ్రీరంగేశుని భక్తుఁడైన యా పాణయోగికెరగీ  తందానతాన
బ్రహ్మనాయకుని కన్నమదాసును క్రమముగభావించీ ,,
వివేకానంద రామమోహన రాయల మదినెంచీ ,,
కాశీపండిత ఆచార్యరుద్రశాస్త్రిల భూషించీ ,,
మదనమోహన మాలవ్యాయగు, మాననీయుఁ దలచీ ,,
హరిజనోద్ధరణ కాహుతియైన అమ్మహాత్ముఁగొలిచీ ,,
ఆదిహిందు సేవాసంఘసమితి భాగ్యరెడ్డి దలచీ ,,
గాంధీ సహచరు ఠక్కరుబాపా ఘనసేవల నెంచీ ,,
జగజీవనరాం మహాశయుని బహు త్యాగములను దలచీ ,,
అస్పృశ్యతా నిషేధపుచట్టము అమలునందు బెట్టన్ ,,
దివ్యశాసనము గావించిన మన కాంగ్రెస్సునుపొగడీ ,,
తందానోతందానెతందనా తందనానతానా - తందానతాన
తందనానబై దేవనందనానా—తందానతానె తానెతందనాన॥

వంత: (వచనము) ఓహో! ఇదేమి బుఱ్ఱకథోయన్నా! భటాత్రిజు కవిత్వంలాగా చెప్పుచున్నావు. పేరు పేరువరుసలా దేవుళ్లను మొదలేసి హరిజన భక్తుల్నీ మతప్రవక్తల్నీ చివరికి కాంగ్రెసునుకూడా పొగడావు! తలచావు! ధ్యానించావు! భూషించావు! ఇది వెఱ్ఱి బుఱ్ఱ కథ కాదా?

కథకుఁడు: కాదుకాదురా! బుద్ధిహీనుఁడా-ఘనులచరితవినరా తందానతాన
గణపతి మనప్రారంభములనుని-ర్విఘ్నముసేయునురా ,,
వాణీదేవిని స్మరింపవిద్యలు-వరలుచుండు గదరా ,,
ఆదిదేవుడే సమానముగ, మా-నవుల తండ్రి గదరా ,,
ఆదిశక్తియే అభేదముగ, మా-నవుల తల్లిగదరా ,,
సకలతత్త్వశాస్త్రములలొ గొప్పది-భగవద్గీతగదా ,,
ఇసుకనువండియు దేవగురుని సతి-యయ్యెనరుంధతిరా ,,

ఉచ్చనీచములనెంచక బుద్ధుడు-బౌద్ధదీక్ష యిడెగా తందానతాన
గౌతమపరాశరాదులు మాలల-సంపర్క ముచారల్ ,,
మాలశంకరుని గురువుగ బొగడిన-దాదిశంకరుడురా ,,
మాలల శ్రీవైష్ణవులఁ జేసెనూ-వైష్ణదేశికుఁడూ ,,
మాలమాదిగల వీరశైవులుగ-మార్చె బసవగురుడూ ,,
భక్తతుకారాం చైతన్యులు అ-స్పృశ్యత నెంచరుగా ,,
రామకృష్ణ పరమహంస, మాలల-కుపదేశించెనుగా ,,
వివేకానందు డస్పృశ్య తను-అశాస్త్రీయ మనెరా ,,
మాలల బ్రహ్మ సమాజములోగొనె-రామమోహనుండూ,,
నందనారాది మాలలు గుడులలో-దేవుళ్ళైరి గదా ,,
పంఢరి విఠలుని భక్తుడు మాదిగ చొఖామేళుడగురా ,,
పండరి యాత్రికులెల్లరా గుడికి-ప్రదక్షిణింతురురా ,,
శ్రీరంగంబున మాలపాణుఁడను-భక్తుని కథ వినవా ,,
శ్రీరంగశాయి పదముల చెంతనె-ప్రతిష్ఠింపబడెరా ,,
గాంధిబాపుజీ హరిజనవాడలో-కాపుర ముండెనురా ,,
అచటినుండియే స్వతంత్రభారత-శంఖంబూదెనురా ,,
పునర్జన్మమేయుండిన హరిజన-జన్మగోరుకొనెరా ,,
భరతరాజ్యాంగ చట్టసంకలన-కర్తయైన ఘనుడూ ,,
హరిజన నాయకు డంబేట్కరుడూ-తలయెత్తక మునుపే,,
హైద్రాబాదులో హరిజనవీరుడు-భాగ్యరెడ్డి వెలసెన్ ,,
పట్టభద్రుఁడై విద్యాబుద్ధుల పెద్దయైనవాడూ ,,
గాంధిమహాత్ముని యాశీర్వాదము నందినట్టి ఘనుఁడూ ,,
ఆదిహిందుసేవాసమితిని, నిర్మాణం బొనరించన్ ,,
పంథొమ్మిదివందల పదకొండులో-సంస్థను స్థాపించెన్ ,,
హరిజనులగు తన ఆదిహిందువుల-అన్నివిధములానూ ,,
మేలుకొల్పినా నాయకమణియై-పరమపదము చేరెన్ ,,

**మాలవ్యా ఆచార్యరుద్రులూ-కాశీక్షేత్రములో** ,,
గాంధిసమక్షమునందు సనాతన-మహాసభను జరిపీ ,,
అస్పృశ్యతను అశాస్త్రీయమని-నిరూపించిరయ్యా ,,
అస్పృశ్యులు దేవళములలోనికి-పోరాదను మాటన్ ,,
ఏశాస్త్రంబులయందు లేదనీ-తీర్మానించిరయా ,,
భరతకల్పవృక్షంపు మూలమును-బహుగ తినినయట్టీ ,,
అస్పృశ్యతయను విషక్రిమిని, ప-ధ్వంసము గావింపన్ ,,
భరతదేశ రాజ్యాంగ చట్టమను-వాలున శాసించీ ,,
ఆసేతు సీతాచలంబునా-అమలు జరుపుటకునూ ,,
కంకణంబునూ గట్టికొన్నదీ-కాంగ్రెసు ప్రభుతగదా ,,
సవర్ణ అవర్ణ కులభేదంబులు- సమసి పోవవలెరా ,,
సర్వస్వతంత్ర ప్రజాస్వామికా-ధ్యక్షరాజ్య మిదిరా ,,
భారతపితయౌ గాంధి మహాత్ముని-సందేశం బిదిరా ,,
తందానా తందానతందనా—తందనానతానా—తందానతాన
తందనానబై దేవనందనానా-తందానతానె-తానెతందనాన॥

వంత. (వచనం) సరే! ఇప్పుడర్థమయిం దన్నయ్యా! కథా ప్రారంభమున, అంతంత పెద్దలను స్మరించు టెందుకో బోధపడ్డది. ఒక్క- భారతదేశమునే పట్టి, ప్రాచీన కాలమునుండి పీడించుచున్న అస్పృశ్యతా పిశాచాన్ని విధ్వంసంచేయడానికిగాను, ఆదికాలమునుండి ఏయే మహాసంస్కర్తలు, ప్రవక్తలు, భాగవతులు, యతులు, మహా నాయకులు దండెత్తుతూ వచ్చారో; అట్టి వారికెవ్వరికీ లొంగక, ఇంకా సజీవంగా, పలుతావుల నిలిచియున్న యీ పిశాచమును చట్టము ద్వారా నైనా బెదరించి రూపుమాపుటకై కాంగ్రెసు ప్రభుత్వం, దేశమంతటా చేస్తూన్న మహా పరిచారకృషి చాలప్రశంసనీయం, అపూర్వం, అమోఘం కూడా.

మనదేశంలో కులమత విభేదాల పీడ చిరకాలమునుండి బాగా పాదుక పోయింది. ఎక్కువ వర్ణాలవారు తక్కువర్ణాలవారిని అణగ ద్రొక్కి పీడించడంతో, భారతజాతియొక్క బలమంతా భిన్నాభిన్నమై పోయిన మాట నిజం.

కాని, బలవంతంగా శాసనంచేత, సనాతనులమనే సవర్ణుల హృదయాలను మార్చడం మాత్రం సుసాధ్యంకాక పోవచ్చు? అందు చేత, అగ్రవర్ణులు సవర్ణులు అయిన వారి హృదయాలలో తరతరాల నుండి పాదుక పోయియున్న భ్రాంతిని పూర్తిగా రూపుమాపాలంటే, శాంతంగా, సశాస్త్రీయంగా వారిని సమాధాన పెట్టాలి. అందుకు తగిన సప్రమాణవాక్యాలతో వారిమనస్సుల నాటేటట్టు ప్రబోధ ప్రచారాలుచేసి వారి భ్రాంతిని పోగొట్టాలి. అప్పుడే యీకులమత ద్వేషాలన్నింటిలోకీ అతి క్రూరమైన అస్పృశ్యతాభ్రాంతి, క్రమంగా నివారణం కాగలదు. కాబట్టి, నిబురికథను, ఏదోప్రొద్దు పోకకుచెప్పే కాలక్షేపకథ కాకుండా, సశాస్త్రీయమైన విమర్శ వాఖ్యానాలతో ప్రబోధంగా చెప్పాలి.

నేనూ వొక సవర్ణుడనేగా! కాలమునకు తగిన జాతీయ సంస్కరణ మంటే నాకూయిష్టమే. కాని, తాత ముత్తాతల నుండీ వచ్చిన ధర్మసందేహాలు గుండెల్లో వ్రేళ్ళుపారుకు పోయాయి. ఒక్కొక్కటే అడుగుతాను. సక్రమంగా సప్రమాణంగా సమాధానాలు వస్తే, నేనూ, మా సవర్ణులూ హృదయాలను మార్చి వేసికొని, అస్పృశ్యత యనే పేరెత్తకుండా, హరిజనులను మా హృదయాల్లోని అంతరాత్మలో కలుపు కొంటాం. వారూ, మాతో సమానమైన హక్కు కలవారేనని నిశ్చయించు కొంటాం. ఏమంటావన్నా?

కథ-(వచనం) ఓ! నీ శంకలకూ, ధర్మ సందేహాలకూ, ఉత్త మాటల పాటలతోగాక, నీవు కోరినట్లు శాంతం గానే, సప్రమాణంగానే

చెప్పిమీ సవర్ణుల మనుస్సులను ఒప్పించి, అంటరానితనాన్ని రూపు విను.

పాట భళానోయి భాయి తమ్ముడా - ఛలోక్తి కాదిదినమ్మురా
మాయమాటలు నేను - చెప్పనూ - సై-
మంత్రి తంత్రంబుల - జేయనూ - సై-
గారడీ గావింప - బోవనూ - సై-
బ్రాహ్మణాది చతు - ర్వర్ణ్యులూ - సై-
నమ్ము శాస్త్ర ప్రమా - ణంబులూ - సై-
శ్రుతి స్మృతి వా - క్యంబులూ - సై-
మహా ప్రవక్తల - రచనలూ - సై-
ఉద్దండ పండిత - వచనముల్ - సై-
పురాణేతిహా సాంశముల్ - సై-
దృష్టాంతంబుగ జూపుచూ, అ—స్పృశ్యతన్ ఖండింతురా
భళా నోయి భాయి తమ్ముడా - ఛలోక్తి కాదిది నమ్మురా॥

వంత:— అదీ మాట! అయితే మొట్టమొదట ఒక మూల సందేహాన్ని గూర్చి అడుగుతా! అసలు సృష్టిసత్యమేమి? మానవులందరి అంతరాత్మలు భిన్నములా? ఏకమా? అస్పృశ్యత యనేది సనాతనమా? మధ్య కల్పింపబడినదా? దేవుని కర్తవ్య మెంతవఱకు? ఈ ముఖ్య విషయాలను సప్రమాణంగా ముందు తెల్పాలి.

కథ:- భేష్! సృష్టిసత్యాన్నే ముందు పెట్టావు? నాయీబుద్ధిలోని ధీ సాక్షియైన అంతరాత్ముఁడు పలికించు నగ్న సత్యాలను వెల్లడిస్తాను. విను!

పాట :- వినరా సవర్ణ భరతకుమారా! తందానో తందాన తందనా
నిర్వికారమౌ సృష్టి సత్యమును ,,
గీతా శాస్త్రము విప్పి చెప్పెరా ,,

* ఓం ప్రథమంలో ఆది దేవుడౌ తందానో తందాన తందనా
నిరాకారుఁడును అవ్యక్తుండౌ ,,
పరమేశ్వరులో ప్రాణు లెల్లనూ ,,
అవ్యక్తముతై అమరియుండెరా ,,
సృష్టి తోడ మధ్యనువ్యక్తములై ,,
మరల అంత్యాన అవ్యక్తములౌ ,,
సత్యంబిది పరివేదన మేలా? ,,
† అవ్యక్తుడైన ఆది దేవుడే ,,
ఆత్మ రూపుడై ప్రతి దేహములో ,,
అమరి యున్నాడు సనాతనుండై; ,,
‡ చేతనుండైన అహంబ్రహ్మమే ,,
ఆత్మయై సకల దేహములందు ,,
పూసలలోని దారమువలెనె ,,
ఏకమై సర్వగతమై నిండున్." ,,
†† అచ్ఛేద్యమైన అప్పరాత్మను ,,
భిన్నంబుగ భే దింపరాదురా ,,

---

శ్లో॥ అవ్యక్తా దీని భూతాని, వ్యక్తమధ్యాని భారత
అవ్యక్తనిధనాన్యేవ తత్రకా పరివేదనా॥ (భ. గీ. అ. 2 శ్లో 28)

"Beings are unmanifest in their beginnings, manifest in the middles and unmanifest again in their ends. O Bharata (Arjuna), what is there in this for lementation?" (Radhakrishan's translation)

† శ్లో॥ నిత్యస్సర్వతగఃస్థాణు రచలో యంసనాతనః (భ. గీ. అ 2-24)

‡ శ్లో॥ మత్తః పర తరం నాన్యత్ కించి దస్తిధనం జయ
మయి సర్వమిదంప్రోతం సూత్రేమణిగణాఇవ॥ (భ. గీ. అ. 7 శ్లో 7)

†† శ్లో॥ అచ్ఛేద్యోయ మదాహ్యోయ, మక్లేద్యో శోష్య ఏవచ. (భ. గీ. అ. 2 శ్లో 24)

* "ఆత్మయందె భూతంబుల నన్నీ తందానో తందనా॥
సకల భూతములయందు ఆత్మనూ ,,
గాంచు నెవ్వడో జ్ఞానియతండే ,,
సర్వ భూతసమ దర్శనుఁడతడే ,,
† సర్వభూత హితర తుండ తండే" ,,
తందానో తందాన తందనా-భాళానోయిభళా-

‡ "విద్యావినయ శ్రీయుతుండునౌ తందానో తందాన॥
బ్రాహ్మణుని యందు గోవునందునూ ,,
ఏనుఁగు నందును కుక్క యందునూ ,,
దానిని వండీ భక్షణసేయూ ,,
శ్వపాకుడగు చం, డాలునందును ,,
ఏక రూపమై వెలుగు నాత్మను ,,
సమానముగ దర్శించువారలే ,,
పండి తులం" చును బలికెకృష్ణుడు. ,,

---

* శ్లో॥ సర్వభూ తస్థ మాత్మానం, సర్వభూతాని చాత్మని
ఈక్షతే యోగ యుక్తాత్మా, సర్వత్ర సమదర్శనః (భ. గీ. అ. 6 శ్లో 29)

† శ్లో॥ ఛిన్నద్వైధాయతాత్మాన సర్వభూత హితేరతాః (భ. గీ. అ. 5 శ్లో 25)

‡ శ్లో॥ విద్యా వినయ సంపన్నే బ్రహ్మణే గవిహస్తినీ
శునిచైన శ్వపాకేచ పణ్డి తాస్సమ దర్శినః॥ (భ. గీ. అ. 5 శ్లో 18)

Great learning brings great humility or humbleness......Besides, humility comes from the knowledge that we are sustained in existence by the love of God. The great thinkers of all ages were deeply religious men. సమదర్శినః —See with an equal eye. The Eternal is the same in all, in animals as in men, in learned Brahmins as in despised outcasts. The light of Brahman dwells in all bodies and is not affected by the differences in the bodies it illumines. (S. Radha Krishan's commentary p. 181, Eng. Version.)

కర్మదేహముల వెలుగు ఆత్ముడు తందానో తందాన
సకల దేహముల నడుపు చుండి నా త.
అంటు దోషము య్యాత్ము నంటను. త.
అంటు నెవ్వ డంటు పదేదెవడూ? త.
జ్ఞాన దృష్టితో గాంచ వలెనురా త.
ఆత్మ దృష్టితో ఆదరింపురా త.
మానవాత్మ గా మన్నించుపుమురా త.
విద్యా ఫలమిదె వినయఫలమిదే త.
విద్యకు వినయము సహజగుణమురా; త.
వినయ మనగ సర్వాత్మ ప్రేమరా; త.
సాటిమానవ ప్రేమవలయురా. త.
మానవ ప్రేమయె మాధవ ప్రేమా. త.
మానవసేవయె మాధవసేవా. త.
దరిద్ర నారాయణ సేవయిదే, త.
గాంధి గనిన సత్యం బిదియేరా త.
గాంధి యిడిన సందేశమిదేరా. త.
† సకల దేహముల స్వామిగనరా త.
దేహములే. దే, వళములు గదరా; త.
సకలోపనిషత్సార మిదేరా, త.
గీతాశాస్త్ర రహస్యముగనరా; త.

---

† ఆత్మాత్వం. గిరిజామతిః. సహచరాః ప్రాణాః. శరీరంగృహమ్(శంకరా చార్యః)

శ్లో॥ దేహో దేవాల యప్రోక్తో, జీవః దేవః సనాతనః
జ్ఞాననిర్మధనా భ్యాసాత్ సోహంబావేన పూజయేత్॥ (ఉత్తరగీతా)

"The individual is a movement of the Supreme, a focus of the one great Life". (S. Radhakrishan's commentary of Geete p. 328.)

‡ "మమైవాంశమే జీవలోకమూ — తందానో తందాన
జీవ భూతములు సనాతనంబుల్" — త.
అని జగత్‌గురుడు కృష్ణుఁడు పలికెన్. — త.
మానవాత్మలౌ హరిజనాత్మలిక — త.
భగవదంశములు కావనగలవా? — త.
సనాత నాత్మలు బాహ్మలవేనా? — త.
సనాతనధర్మ మును విప్రులదా? — త.
హరి జనానాత్మలు అంటరానివా? — త.
భూటక సనాతనా చారంబుల్, — త.
కపట సనాతన ధర్మకర్మముల్, — త.
అస్పృశ్య తనూ బహుగ పెంచెరా! — త.
సవర్ణావర్ణ భేదములెల్లన్ — త.
అంధ ప్రాయపు సంప్రదాయముల్. — త.
అంట్లు సొంట్లహం భావకల్పనల్ — త.
క్రూరప్రకృతి వికార చేష్టలు; — త.
† జగద్విభుఁడు తా కర్తగాఁడు రా. — త.

---

‡ శ్లో॥ మమైవాంశో జీవలోకే - జీవభూతస్స నాతనః
మనష్షష్ఠా ణీంద్రియాణి ప్రకృతిస్థాని కర్షతి॥ (భ. గీ, అ. 15–7)

"The self is a part of the Suprene in the same way as the space in an earthend jar, or a house is a part of the universal Space. (Sankaracharya's commentary translated by S. RadhaKrishan)

† శ్లో॥ నకర్తృత్వం నకర్మాణి లోకస్యసృజతి ప్రభుః
నకర్మఫల సంయోగం స్వభావస్తు ప్రవర్తతే (గీత. అ. 5–14)

శ్లో॥ నాదత్తే కశ్యచిత్పాపం నచైవ సుకృతం విభుః
అజ్ఞానే నావృతం జ్ఞానం తేనముహ్యంతి జంతవః (గీత. అ. 1-15)

The All-Pervading Sprit does not take in the sin or the merit of any. Wisdom is enveloped by ignorauce; thereby creatures are bewildered. (Trans- S. R. Krishan)

ఆస్పృశ్యతను ఆచరింపుకని, త.
కర్తృత్వము సృష్టింప లేదురా; త.
జ్ఞాన, మజ్ఞానమున గప్పబడీ, త.
రజస్తమోగుణ ప్రకృతి బద్ధులై, త.
కర్తృత్వా ద్యభిమానము పొందె, త.
దురభిమాన మోహితులౌ వారు, త.
కల్పించిరి యీ ఘోరపాపమున్. త.
ఈసృష్టి సత్య మెఱిగినయట్టి త.
విద్వాంసులయ్యు వినయముకలవై త.
సాటిమానవుల నస్పృశ్యులనీ త.
అంత్యజులని చండాలురంచునూ త.
ఆత్మ ద్రోహము చేసికొందురే?!!! త.

సృష్టిసత్యమిదె విను మస్పృశ్యత, ఆర్యక్రౌర్యఫలమూ-తందానతాన తందానా, తందానతందనా తందనానతానా తందానతానె-తానెతందనానా తందనాన బై దేవనందనానా-తందానతానె- తానె తందనాన.

వంత :- ఆనంద పరవశుణ్ణే దుఃఖ పరవశుణ్ణిగాగూడ చేశావ న్నయ్యా! సృష్టి సత్యంలోవున్న ఏకాత్మతల్వం. సర్వసమానత్వం, మానవత్వం, సోదరన్యాయం, పరస్పర మానవప్రేమ బాగా బోధపడి, నా హృదయం ఆనంద పరవశం అయింది. ఇట్టి పవిత్ర సంస్కృతికి నిలయమైన భారతభూమియందు, ఎక్కడలేని అస్పృశ్యత యనే పాపం కల్పింపబడి, పెరుగుతూ వస్తూన్న విషయం మనస్సుకెక్కి నిజంగా, దుఃఖపరవశుడనై పోయానన్నయ్యా! ఈ ఘోరపాపానికి మూలకారణం ఆర్యుల క్రౌర్యఫలమని చివరికి చెప్పినావు. ఏకాలపార్యులు? వారేమిచేసిరి? అస్పృశ్యతకు వారి క్రౌర్యమెట్లు మూలకారణమయ్యె? సవిస్తరంగాచెప్పు.

కథ:- తమ్ముడా! అది క్రీ. పూ. 2500 కు పై మాట. ఋగ్వేదమే ఆ చరిత్రకు ప్రమాణం. విను.

(దుఃఖరసం):-

* తందానో-అయ్యోతందానా. వో, దేవనందనానా॥తం॥

1. ఆర్యుల రాకకు ముందే గంగా సింధు తీరములనూ
వేల ఏండ్లనుండీ, హరిజన పూర్వులె, ఆదిమవాసులేలిరిగా;
2. అప్పుడా మానవు. లందరారణ్యక, సంఘము వారేనుబాబూ!
వారిపై, మధ్యాసియాసుండి, ఆర్యుల, మూకాలు దండెత్తెనయ్యా
3. కీకటమను ఆది, మానవ రాజ్యము, కొల్లగొట్టి దోచుకొనిరీ,
ఆది హిందూరాజు, ప్రమగందుమనువీరు, డార్యుల నెదిరించి పోరెన్,
4. కుయవుడు, కృష్ణుడు, విఖ్యాతిజెందిన, ఆదిహిందు దండనాథుల్
పదివేల ఆశ్విక పదాతి దళములతో, ఘోరమూరకల చెందిరయ్యా
5. సుదాసుడనువాడు, ఋభ్వంవనేవాడు, ఆర్యుల సేనాధిపతులూ,
వేలాది హిందువుల, క్రూరాత్ములైచంపి, వారి కోటల గాల్చిరయ్యో
6. సప్తసింధూతీరములయందు ఘోరంగా, సంగ్రామములుజరిగెనయ్యా
ఆదిహిందువులిట్లు, మాతృదేశంబుకై, వెయ్యేండ్లు పోరాడిరయ్యా
7. ప్రాణాలు మానాలు, రక్షించు కొనుటకై, గుహలల్లో పొదలల్లోదాగీ,
మాతృదేశభక్తి మానకరాత్రిప్పు, ఆర్యగ్రామాల్గాల్చిరయ్యా!
8. ఈ కారణంబున ఆర్యులు వారికి, నీచనామంబుల నిడిరీ,
ఋగ్వేద గ్రంథమే కథకు ప్రమాణము, అస్పృశ్యతా బీజమిదెరా!
తందానో-అయ్యో తందనా వో దేవనందనానా॥

* హిందూ మహాయుగము. పుటలు 20 నుండి 23 వరకు(ఋగ్వేదార్యులు-ఋగ్వేదము) శ్రీ కే. శే. కొమర్రాజు లక్ష్మణరావు ఎం. ఏ.

వంత:- అస్పృశ్యతా విషవృక్షానికి మూలబీజం ఇపుడు సప్రమా ణంగా బోధపడ్డది. ఆహా! మాతృభూమి రక్షణకై వెయ్యేండ్లు పోరాడు చూవచ్చి, లక్షలాది ప్రాణాలు గోల్పోయిన హరిజన పూర్వులు. ఇప్పటి భారతజాతికంతకూ పరమాదర్శులుగదా! అయితే. ఆ ఋగ్వేదార్యులు ఆదిమవాసులకు ఏవేవో చెడ్డపేర్లు పెట్టారంటివే. వాటనిగూర్చి వివ రంగా చెప్పు-

కథ:- ఇదిగో! విను. దస్యులు-అని యొకపేరు. అంటే, శత్రు వులు, లేక, దొంగలు-అని యర్థం. ఇంకొకపేరు-అనార్యులు. అంటే గౌరవహీనులు, అనాగరకులు, నీచులు, లబ్బులని యర్థాలువస్తాయి. మఱివకపేరు. దాసులు:- అంటే. సేవకులు, బానిసలు అనిఅర్థాలు. ఇంకొకపేరు నిర్వీర్యులు:- అంటే. యజ్ఞయాగాది క్రతువుల నెఱుగని వారు చేయనివారు అని అర్థం. మరియొకపేరు అసురప్రవృత్తులు:-అంటే క్రూరస్వభావముగలవారు, రక్కసులు. నాస్తికులు అని యర్థాలు. ఇంకొకటి చండాలురు:- అంటే ప్రచండ స్వభావులు. కోపిష్ఠులు అని మహాభారతార్థములు. క్రమక్రమంగా ప్రాంతీయ భాషలు ప్రబలిన కొలది వివిధ ప్రాంతాలలో వివిధ నామాలు పెట్టబడినవి. సరే! మన తెలుగువారు పెట్టిన మాల, మాదిగ, గోసంగి, పెద్దింటోళ్ళు. మొదలగు పేర్లు మనకు తెలుసుగదా!

ఆర్యులు, ఆదిమ వాసులపై ఎడతెగని పగచేత, కసితీరా తిర స్కార సూచకంగా పెట్టిన పేర్లవి. ఆదిమవాసులు పెట్టెడి బాధలు పడ లేక, అశక్తులై, ఆర్యులు, ప్రకృతి దేవతలైన ఇంద్రాగ్నులను-'తమ్ము వారినుండి రక్షింపుడని'స్తోత్రములు సేయుచు 'ఈపేర్లుగల శత్రువులను నాశనం చేయు'డని కోరేవారు. ఇవే ఋగ్వేదస్తోత్రమంత్రాలనితెల్సుకో!

వంత:- అయితే అన్నయ్యా! ఈ పాడుపేర్లన్నీ, పగవారైన ఆర్యులు, ఆదిమ వాసులగు ఆదిహిందువులకు పెట్టిన పేర్లన్నమాట!

ఈ పేర్లు వారి జాతి పేర్లు కావనీ, వారి విరుద్ధ కర్మలననుసరించి, పడి రాక పెట్టిన పేర్లని తెలుస్తూనేవుంది సరే!

ఇంకా విషయాలడుగుతాను. బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రు లనే ప్రధాన వర్ణాలు ఎప్పుడు పుట్టాయి. ఎందువల్ల పుట్టాయి? ఆర్య ఆది మవాసుల సంబంధాలు ఆ వర్ణ విభజన కాలాన ఎట్లుండెను? పంచమ వర్ణం సంగతేమిటి? ఈ శబ్దవ్యవహారం వర్ణవిభజన కాలంలోనిదా? లేక తరువాత మధ్యకాలములో గల్పింపబడ్డదా?

కథ:- ప్రధాన కులాలైన చతుర్వర్ణాలూ క్రీ. పూ. 1400 నుండి 1000 వఱకు ఈ మధ్యకాలంలో పుట్టాయి. ఈకాలాన్ని క్షాత్రయుగమని, ఇతిహాసయుగమనీ చరిత్రకారులంటారు. అడిగిందంతా చెప్తా సూక్ష్మంగా.

పాట:- భళానోయిభాయి తమ్ముడా-ఛలోక్తికాదిదినమ్మురా॥

ఈ కాలమున యజు రాదులు -సై-
రామాయణ భారతంబులు -సై-
రచియింపబడెనూర తమ్ముడా -సై-
ఆర్యాల ఆదిమ వాసులా -సై-
యుద్ధాల్, ఘోరంగా సాగెనూ -సై-
సప్తసింధూ తీరందాటియు -సై-
చావగ మిగిలిన దస్యులన్ -సై-
ముందూరు నెట్టుకు బోవుచూ -సై-
లోబడ్డా వారిచే నీచమా -సై-
సేవలు చేయించు కొంచునూ -సై-
క్రొంగ్రొత్త రాజ్య నిర్మాణముల్ -సై-
చేయుచూ వచ్చిరి ఆర్యులు -సై-
కురుపాంచా, లాదులు వెలసెరా -సై-

* పురోహితుల మహిమ హెచ్చెరా -సై-
వీరులౌ రాజులు బలిసిరీ -సై-
సేవ్యసేవక భేదం ప్రబలెసు -సై-
సేద్యవాణిజ్యముల్ మీఱెనూ -సై-
వేదర్షులే శిష్ట బ్రాహ్మణుల్ -సై-
రాజ్యరక్షకులెల్ల క్షత్రియుల్ -సై-
కృషికవణిక్కులె వైశ్యులూ ! -సై-
† ఆర్యులకూ లొంగిన దాసులూ -సై-
శూద్రజాతిగ నెంచబడెసయా -సై-
గుణకర్మ విభాగం వల్లనూ -సై-
నాల్గు వర్ణంబూలె వెలసెనూ -సై-
‡ ''చాతుర్వర్ణ్యం మయాసృష్టమూ॥ -సై-
అనుచు శ్రీకృష్ణుడు దెల్పెరా -సై-
†† ఆర్యులకూ, లొంగాని, దస్యులు -సై-
పంచమ వర్ణము వారనీ -సై-
చెప్పరాని జాతివారనీ -సై-
తరువాత వ్యవహారం వచ్చెరా -సై-
‡‡ వర్ణముల్ నాలుగే యింటనీ -సై-
మనుస్మృతీ గూడ చెప్పెరా -సై-
పంచమ వర్ణపు నామము -సై-
ఏ గ్రంథాలందునా. లేదురా -సై-
ద్వేషభావంచేత దీనినే -సై-

---

* ఐతరేయ 8–74 † హిందూమహాయుగము పుట 62. ‡ భగవద్గీత అ. 4- శ్లో. 13.; †† వ్యాసమాల-పుట 88. అస్పృశ్యత. (స. సూ. శాస్త్రి) ‡‡ గాంధిచరిత్రము. అధ్యా-హరిజనోద్ధరణ. పుట 209 (కొ. శరకోపం)

చండాల జాతిగా, ఆర్యులు -సై-
కల్పిత కథలల్లి వ్రాసిరి -సై-
కల్పిత కథలల్లీ వ్రాసిరీ-అవ్వే-పురాణములలోని కెక్కెరా
భళానోయిభాయి తమ్ముడా-భలోక్తిరాదిదినమ్మురా॥

వంత:- సరే! తెలిసింది. వీరినే క్రమంగా కాలము గడచిన కొలదీ, అంటరాని వారనీ, ముట్టరాని వారనీ, చెప్పరాని వారనీ ద్వేషం మీరి వ్యవహారిస్తు సవర్ణసంఘంనుండి వెలిపెట్టిరని స్పష్టంగా తెలుస్తోంది.

---

(వర్ణాంతర వివాహాలు-సంకర జాతులు-ధర్మశాస్త్రాలు)

---

(ద్వితీయ భాగము)

తందానో తందాన తందనానా తందానతాన
తందానబై, దేవనందనానా తందానతాన
రామరామబై, రామారఘురామా తందానతాన
ఇంకేమి ప్రశ్నలు అడుగ దలంచితో-అడుగూర తమ్ముడా త॥
తందానానబై దేవనందనానా తందానతాన॥

వంత:- నీ పుణ్యమా అని సవర్ణుల నాల్గు వర్ణముల ఉత్పత్తి కారణాలు బోధపడ్డాయి. మరి అట్లు గుణకర్మలవల్ల విభాగం పొందిన నాలుగు వర్ణాలవారూ ఎవరికివారే ప్రత్యేక వర్ణంగా వుండేవారా? లేక పరస్పరంగా కలిసి మెలిసి, హెచ్చుతగ్గులు, ఉచ్చనీచాలు మొదలగునవి లేకుండా ఇచ్చిపుచ్చుకోడాలు జరుపుకొంటూ సమభావంతో వుండేవారా? చెప్పు.

కథ * :- బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణాలు, ప్రకృతి వలన బుట్టిన త్రిగుణాల ననుసరించిన వారివారి కర్మల వలన, శాస్త్రాలచేత

---

* శ్లో. బ్రాహ్మణ క్షత్రియ విశాం శూద్రాణాంచ పరంతప
కర్మాణి ప్రవిభక్తాని స్వభావ ప్రభవైర్గుణైః॥ (భ. గీతా. అధ్యా 18-40)

విభాగం చేయబడ్డాయి. అయినా, వర్ణాంతర వివాహాలు సపంక్తిభోజ
నాలు, గురుశిష్యన్యాయము మొ॥ వ్యవహారాలు యోగ్యత ననుసరించి
పరస్పరం జరుపుకొంటూండేవారు. అయితే తపస్సులు మున్నగు పుణ్య
కర్మలనుబట్టి, చివరి మూడు కులములవారు, బ్రాహ్మణ వర్ణంలో చేరి
పోయేవారు. అట్టి దృష్టాంతాలు ఎన్నోగలవు. బ్రాహ్మణవర్ణం దైవాంశ
గల పవిత్ర వర్ణంగా తక్కిన వర్ణాలవారు భావించడమే అందుకు
కారణం. కొన్ని దృష్టాంతాలిస్తాను విను.

పాట:- తందానో తందాన తందనా - తందనానతానా - తందానా.

* క్షత్రియుండైన విశ్వామిత్రుడు త.
తపస్సనే సంస్కారముచేతా త.
బ్రహ్మర్షియై మహోత్కృండగుచూ త.
విశ్వామిత్ర గోత్రజులైన త.
బ్రాహ్మణులకు తామూలపురుషుడై త.
ఆంధ్రజాతికే పితయైనాడు.
తందానో తందాన తందనా - తందనానతానా - తందానా
తందనానబై దేవనందనానా - తందానా॥

† బ్రాహ్మణుడైన శుక్రాచార్యుని త.
కూతురైన యా దేవయానియు త.
క్షత్రియుడైనా అయ్యయాతిని త.
పెండ్లియాడి క్షత్రియ కుమారులొ త.
యాదవవీర కులమున కెల్ల త.
మూల జనయిత్రియైనది గదరా!

---

* హిందూ మహాయుగము—పుట. 62.

† హిందూమహాయుగము. పుట 62.; మహాభారతం-ఆదిపర్వం.

తందానో తందాన తందనా - తందనానతానా - తందానా
తందనానభై - దేవనందనానా - తందానా॥

* క్షత్రియుండైన శ్రీకృష్ణుడునూ త.
శ్రోత్రియులైనా బ్రాహ్మణోత్తములు త.
దాసీ పుత్రుడు విదురు నింటనూ త.
సపంక్తిలో విందారగించిరి
తందానో తందాన తందనా-తందనానతానా-తందానా
తందనాన భై దేవనందనానా-తందానా॥

† ఉద్దాలకాది ఋషులు కొందఱు త.
కైకయ రాజగు అశ్వపతికిని త.
శిష్యులై బ్రహ్మ విద్యనేర్చిరి
తందానో తందాన తందనా-తందనానతానా-తందానా
తందనాన భై దేవనందనానా-తందానా॥

‡ క్షత్రియుడైనా జనకుని యొద్ద త.
యాజ్ఞ్య వల్క్యాది ఋషిత్రయంబు త.
అగ్నిహోత్రపు విధానమంతయు త.
శుశ్రూషించి నేర్చుకొనెనుగా త.
జనకుడేతుదికి బ్రాహ్మడయ్యెగా! త.
** బోయవాడైన ధర్మవ్యాధుడు త.
కౌశికుండను అయ్యవారికి త.
ధర్మబోధచే గురుడయ్యెనుగా త.

---

* హిందూమహాయుగము. పుట 62.; మహాభారతం

† శతపథ బ్రాహ్మణము.

‡ మహాభారతము; శతపథము;

** వరాహ పురాణము; మహాభారతము.

* దాసీపుత్రుడు కవషుండనెడు తందానా
వాడు, బ్రహ్మర్షి యాయెనుగదరా
తందానో తందాన తందనా తందనానతానా తందానా
తందనాన బై దేవనందనానా తందానా॥

† కులగోత్రంబుల నెఱుగని యొక్క త.
జాబాలియనెడి పిల్లవానికి త.
విద్యావినయ సత్యసంపదల్ త.
కారణంబుగా బ్రాహ్మణత్వమున్ త.
మహర్షు లెల్లరు ప్రసాదించిరీ.
తందానో తందాన తందనా తందనానతానా తందానా
తందనాన బై దేవనందనానా తందానా

‡ మాలెతసుతుడౌ పరాశరుండు త.
తపోమహిమచే బ్రాహ్మణు డయ్యెః త.
బ్రహ్మర్షియైన పరాశరునకూ త.
పల్లె పడచగు మత్స్యగంధికీ త.
వ్యాసుడు పుట్టీ తపోమహిమచే త.
బ్రహ్మర్షియై పు రాణకర్తయై త.
కౌరవ పాండవ వంశంబులకు త.
మూల పురుషుడై వరలెనుగదరా॥ త.
‡ క్షత్రియుండగు శంతన నృపుడా త.
మత్స్యగంధినే పెండ్లియాడెగా
** మాలయరుంధతిఁ బెండ్లియాడినా, వశిష్ఠు నెఱుగవురా తందానతానా

* చాందోగ్యోపనిషత్తు 4-22.

† చాందోగ్యోపనిషత్తు 4—4.

‡ మహాభారతము; బ్రహ్మాండపురాణము.

** అరుంధతీ చరిత్ర: వాయుపురాణము.

తందానో తందాన తందనా తందనానతానా తందానేతానె
తందనాన బై దేవనందనానా తందానతానె తానేతందనాన

వంత:- అన్నయ్యా! చాలా సందేహాలు తీర్చావు. ఆ కాలాన, ప్రథాన వర్ణాలు నాల్గు గుణవృత్తులను బట్టి విభాగం చేయబడినా, ఆవర్ణ భేదపు పట్టింపులు అంతగా లేవని, సమానగౌరవం వుండేదనీ, సత్యము ధర్మము, విద్య, వినయము గల యోగ్యు లేవర్ణము వారైననూ ఎక్కువగా గౌరవింపబడే వారనీ, ఈ యోగ్యతయే వర్ణాంతర వివాహాల కొప్పేదనీ, తప్పుచేసి అన్యవర్ణులు సంస్కారులై బ్రాహ్మణత్వం పొందే వారనీ, ఋగ్వేదకాలపు బీజమైన అస్పృశ్యత అనే అంటరాని తనము మాత్రం ఆ కాలంలో అంతగా ప్రబలక, తరువాతికాలములో క్రమంగా అధికతరం చేయబడి బంధింపబడిందనీ తెలుసుకొన్నాను. అనేక కులాలు పెచ్చుపెరుగుట అస్పృశ్యతా ప్రాబల్యం హెచ్చుగుటనుగూర్చి వివరంగా చెప్పు

## — కులాలపెంపు – అస్పృశ్యతాప్రాబల్యం —

కథ:- ఇతిహాస యుగం తరువాత, సూత్రస్మృతి యుగమని క్రీ. పూ. 1000 నుండి 500 వరకూ నడిచింది. ఇది స్వార్థపరులకాలం. శూద్రవర్ణం తీవ్రసంకరం; అందులోనుండి అస్పృశ్యతామిషతో చండాల జాత్యులు వెలివేయబడుట మొ. మానవావమాన కరములైన కుల భేదాలు, తీవ్రాచారాలు ప్రబలినాయి. కారణం, ఏతత్పూర్వ యుగంలో జరుగుతూ వచ్చిన వర్ణాంతర వివాహాలు, బ్రాహ్మణక్షత్రియ వైశ్యస్త్రీల వ్యభిచారదోషాలు అని శాస్త్రాలు చెప్తాయి. స్మృతి కర్తలు, బ్రాహ్మణ స్త్రీవ్యభిచార కారణంగానట! మానవులలో అస్పృశ్యతను తెచ్చిపెట్టారు! సూత్రాలు వ్రాశారు! *స్మృతికర్తలు, భాష్యకర్తలు అగు బ్రాహ్మణుల

* ఆపస్తంబ ధర్మసూత్రాలు 1–1–1–4;

లేఖినికి అడ్డులేదు. ఆడిన దాట పాడినది పాట! బ్రాహ్మణ వాక్కే రాజశాసనం! క్రమంగా సంగ్రహంగా చెప్పి, వ్యాఖ్యానిస్తా విను –

తందానో తందాన తందనా
వినరా సవర్ణ వీరకుమారా　　తందానో తందాన తందనా
* వర్ణసంకరం హెచ్చయ్యెనురా　　,,
వర్ణభేదములు పెచ్చుపెటిగెరా　　,,
జాతిబంధములు దృఢములయ్యెరా　　,,
బ్రాహ్మణ కులము కళంకితమయ్యెా　　,,
శిష్ట బ్రాహ్మణ సంస్కర్తలునూ　　,,
ధర్మశాస్త్రములు రచించిరయ్యా　　,,
† కులకట్టుబాట్లు శాసించిరయా　　,,
వర్ణనియమముల దప్పినవారికి　　,,
కఠినశిక్షలూ విధింపబడెరా　　,,
సంకరజాత్యులు చేరుటచేతా　　,,
‡ శూద్రకులం బతి, నింద్యమయ్యెరా　　,,
వేదమహ్యులని వెలిపెట్టబడిరి　　,,
కఠితరంబుగ శాసింపబడిరి.　　,,
** మనుస్మృత్యాది ధర్మశాస్త్రముల్　　,,
అనులోమ ప్రతిలోమ జనితులో　　,,
సంకర జాత్యుల నిర్ణయించెరా;　　,,
చండాలు నతిగ ఆంక్షబెట్టెరా !!　　,,

---

* హిందూమహాయుగం జాతిభేదం పుట 78.

† గౌతము 12–46;

‡ అపస్తంబధర్మసూత్రాలు 2–1

** శ్లో॥ శూద్రాదాయోగవః క్షత్తా చండాలశ్చాధమోనృణాం
వైశ్య, రాజన్య, విప్రాసు, జాయంతే వర్ణసంకరాః (మను. అ. 10–శ్లో.12.)

తక్కిన సంకర జాత్యులెల్లరూ, తందానో తందాన తందనా
అంటదగిన వా, రేనంటయ్యా ! ,,
స్మృతులు సెప్పినా చండాలుండూ ,,
అంటరాని వాడంటర బాబూ!!!? ,,
* చండాలుని తాకిన తత్‌క్షణమే, ,,
సచేల స్నానం చేయవలెనటా !!! ? ,,
† చండాలుడు, శ్వపచుం, డనువారల్ ,,
గ్రామంబులలో వసింపరాదట !! ,,
బహిర్గ్రామముల వసింపవలెనట !!? ,,
సవర్ణులుండే గ్రామాల్లోకీ, ,,
చండాలుకు, శ్వప చుండనువారల్, ,,
రాత్రులందసలె, రాగూడదటా!!? ,,
గ్రామనగరములలోనికి వారు ,,
పగలు, పనిమీద, రావచ్చునటా!!? ,,
ఆ, వచ్చుటయూ స్వేచ్ఛతో గాక, ,,
రాజశాసనపు చిహ్నాంబులతో, ,,
అస్పృశ్యుడంచు గుర్తువలెనటా !!? ,,
శూద్ర పురుషునకు బ్రాహ్మణ స్త్రీకి !!!?? ,,
పుట్టిన యతడే చండాలుడటా!! ,,
అంత్యజుడంటా! అధముడంటరా ?? ,,
శ్వపచుండనగా అర్థమువినరా ,,

* శ్లో॥ చండాల స్పృశ్యనేచైవ సచేలం స్నానమాచరేత్ (పరాశరస్మృతి.)

† శ్లో॥ చండాల శ్వపచానాంతు బహిర్గ్రామాత్ప్రతిశ్రయః
రాత్రౌనవిచరే యుస్తే గ్రామేషు నగరేషుచ
దివాచరేయుః కార్యార్థం చిహ్నితా రాజశాసనైః॥
(మనుస్మృతిః అ. 10—శ్లో. 51, 54, 55.)

'కుక్క మాంసమును పచనము చేసీ           త.
తినునట్టి వాఁడు' అని తెలియుముఁరా.          ,,
ఇవ్విధి స్మృతి భా, ష్యముల వ్రాతలకు-అంధులై రి ప్రజలూ తం॥
తందనాన బై - దేవనంద నానా-తందానతాన-తానెతందనాన॥

— చండాల అస్పృశ్యతా వాద ఖండనము —

వంత. అయితే, యేమని నీయభిప్రాయం? ఆస్మృతి భాష్యకారుల వాక్యాలు పిచ్చివ్రాతలనా? లేక నీయంత తెలివిలేని వ్రాతలనా? ప్రజలంధులై నారని అంటావు. స్మృతి కర్తల వాక్యాలు సమ్మతంగా వుండడంచే, ప్రజలు నాటినుండి నేటివరకు నమ్ముతూ వస్తూన్నారు గాని, గుడ్డివాళ్లై కాదు. శాస్త్రాలు అబద్ధాలనియంటే మాత్రం, నేనువాదించి తీరుతాను. జాగ్రత్తగా చెప్పు. పాపం చుట్టుకొంటుంది!

కథ. భళానోయి భాయి తమ్ముడా-ఛలోక్తి కాదిదినమ్ముఁరా॥

మనుధర్మ వాక్యా, లన్యాయపు          -సై-
వ్రాతలంటే కోపమేలరా?          ,,
విమర్శ చేసి చూపింతుఁరా.          ,,
వర్ణసంకరులంచు కొందరఁ          ,,
పేర్కొని వ్రాశాడు భృగుఋషీ.          ,,
వారిలో చండాలు డనబడు          ,,
వాడొక్క డస్పృశ్యు డెట్లురా?          ,,
వర్ణసంకర జాత్యులైనచో          ,,
అస్పృశ్యతా దోషమందఱఁ          ,,
పట్టిపీడించుట న్యాయమా?          ,,
చండాలునే బట్ట న్యాయమా?          ,,
శూద్రునకూ బ్రాహ్మణ స్త్రీకిని          ,,
పుట్టినోడట! చండాలుడు!!          ,,

వాడొక్కడ స్పృశ్యుడెట్లాయె ?  -సై-
ఇతర సంకరు లెట్లు, స్పృశ్యులు ?  ,,
ఇది ఏటిధర్మమో తెలిసికో ?  ,,
శూద్రునకు క్షత్రియ స్త్రీకిని  ,,
పుట్టిన క్షత్త పవిత్రుడా ?  ,,
శూద్రునకు వైశ్య స్త్రీయందును  ,,
పుట్టిన రథకారుడన బడు  ,,
వాని నంటిన తప్పులేదటా ! ?  ,,
తప్పుడు వ్రాతలు గావటోయి ?  ,,
పిచ్చి వ్రాత లివ్విగావట్రా ?  ,,
అన్యాయపూ వ్రాత కాదురా ?  ,,
కృత్రిమ వ్రాతలు గావురా ?  ,,
విప్ర దురభిమానం కాదట్రా  ,,
నాలుగో వర్ణపు శూద్రులూ  ,,
పై రెండు వర్ణాల స్త్రీలనూ  ,,
ప్రేమించి పొందగా పుట్టిన  ,,
సంకరుల్ స్పర్శార్హులగుదురా?!  ,,
తమ బ్రాహణ స్త్రీని పొందగా  ,,
బుట్టినంతనె అస్పృశ్యులా?  ,,
ఇది యెట్టి ధర్మశాస్త్రంబురా?  ,,
పరకుల స్త్రీ వ్యభిచారము  ,,
దోషాకర మెట్లాలకాదురా?  ,,
బ్రాహ్మణస్త్రీ వ్యభిచారము  ,,
చండాల సుతుగను టెట్లురా?  ,,
వాడు అస్పృశ్యుడౌ టెట్లురా?  ,,
అగ్రవర్ణ స్త్రీలు శూద్రుతో  ,,

పొందూటచేత అస్పృశ్యతా -సై-
దోషము కలునం చెంచుచో, ,,
క్షత్ర వైశ్య స్త్రీల సుతులూసూ ,,
బ్రాహ్మణి సుతునితో బాటుగా ,,
అస్పృశ్యులౌ చండాలురు ,,
అగుట న్యాయసమ్మతంబుగా. ,,
తమకులం చెడకుండా చూచుటే ,,
బ్రాహ్మణ మనుశాస్త్రధర్మమా? ,,
తమ స్త్రీల వ్యభిచార దోషము ,,
తమ వర్ణమున కంటకుండను ,,
సిగ్గులజ్జల వీడి బ్రాహ్మడు ,,
పరిచండ కోపాన మతిపోయి ,,
అస్పృశ్యతను గల్పించెరా? ,,
చండాల పదమున్ సృష్టించెరా? ,,
బ్రాహ్మణ స్త్రీ, శూద్రపురుషుడూ ,,
గనినట్టి వొక్క చండాలుడు ,,
ఏడుకోట్ల హరిజనులకు ,,
మూలపురుషుండు కాగల్గునా? ,,
మతిలేని వ్రాతలు కావురా? ,,
ఎందరు స్త్రీలట్లు చెడితేనూ ,,
ఇన్నికోట్ల సంతుకల్గురా? ,,
భాళానోయిభాయి తమ్ముడా—ఛలోక్తి కాదిదినమ్మురా॥

వంత:- అన్నయ్యా! క్షమించాలి! సత్యం గ్రహింపక, నీమాట కడ్డు వచ్చితిని, మను ధర్మశాస్త్రకారుడైన భృగుమహర్షి బ్రాహ్మడెగా! ఒక వేళ అతని యింట్లోనే ఏదైనా దోషం జరిగి వుండొచ్చు ననుకొం

టాను! అందుకనే అంత కోపంతో శాసించాడేమో? "క్రోధాద్భవతి సమ్మోహః, సమ్మోహాత్స్మృతి విభ్రమః. స్మృతి భ్రంశాద్బుద్ధినాశాత్," అనిభగవద్గీత చెబుతూందికూడ. అంటే కోపంవలన సమ్మోహం, సమ్మోహంవల్ల మతిపోవడం, మతిభ్రమణంవల్ల బుద్ధినాశం ఇట్లా ఒకదాని నుండిఒకటి కల్గితీరును. తమకులస్త్రీలపై కొపంకొలదీ, వారివ్యభిచారంచే గలిగిన సంతానం ఆస్పృశ్యులని శాసించి, ఆ దోషం మితిమీరి తమ కులాన్ని చెరుపకుండా చూచుకోవడమే కాకుండా, అట్టివాండ్రు తాముండే గ్రామాలలోకి కూడా రాకుండా, తమనంటుకోకుండా కూడా నిషేధించివుంటాడు అతినింద్యమని!!లేనిచో, తానుబేర్కొనిన యితరసంకరజాత్యులట్టివారు కారామరి? శూద్రుడు బ్రాహణస్త్రీ సంపర్కంచేతగనిన పుత్రుడు అంత చండాలుడు నింద్యుడు అస్పృశ్యుడూ అయినప్పుడు, అదేశూద్రకులంవాడు క్షత్రి వైశ్య స్త్రీలకు గనిన కొడుకులు అదే ధర్మశాసనం ప్రకారం అస్పృశ్యులు కావలసి యుండాలిగా మరి! తమ బ్రాహ్మణ స్త్రీల విషయంపట్ల చేసిన శాసనాన్ని ఇతర స్త్రీలపట్ల కూడా సమానంగా చేయక పోవడం కేవల స్వజాతి దురభిమానమని నిశ్చయంగా బోధపడుతోంది విమర్శించి చూస్తే! న్యాయానికీ, ధర్మానికీ, నీతికీ మానవత్వానికీ, శుద్ధవిరుద్ధమని తెల్లమౌతూందికూడా, అతడు భృగువే కానిమ్ము, పరాశరుడే కానిమ్ము-న్యాయవిరుద్ధమే.

సరి! మనుధర్మకారుడు ఇంకాయేయే వర్ణసంకర జాత్యులను బేర్కొన్నాడో, వ్యాఖ్యాతల వ్రాతేమిటో సవివరంగా జెప్పు. వాటి ధర్మమింకెంత సొంపుగావుందో పరిశీలిద్దాం. ఏ గ్రంథాన్నైనా న్యాయంతేల్చడానికి విమర్శించే అధికారం ధర్మపిపాసువులగు చదువరులకందఱకూ వుంటుంది, పూనుకోవాలిగాని.

కథ:- యథార్థం ఇప్పుడు గ్రహించావు! శాబాష్ తమ్ముడా! సత్య విమర్శ విషయంలో నీకు గలిగిన ఉత్సాహానికి చాల మెచ్చాను. అభినందిస్తాను. విను:—

పాట:- తందానో తందాన తందనా తందనానతానా తందానతాన
మనుస్మృతీ వ్యాఖ్యానము తెల్పెడి, ధర్మవిధమువినరా!తందానతాన
* అనులోమ ప్రతిలోమ సంకరులు రెండురకములయ్యా తందానతాన
ఎక్కువ వానికి తక్కువ స్త్రీకిని బుట్టుట అనులోమం ,,
తక్కువ వానికి ఎక్కువ దానికి బుట్టుట ప్రతిలోమం ,,
మనువు చెప్పినా మొదటి రకపు సంకరుల గూర్చివినరా ,,

---

* శ్లో॥ శూద్రాదాయోగవః క్షత్తా-చండాలశ్చాధమోనృణాం
వైశ్యరాన్య విప్రాసు జాయంతే వర్ణ సంకరాః (మను అ. 10 శ్లో 12)

కుల్లూక భట్టాచార్య వ్యాఖ్యానం:- "శూద్రాద్వైశ్యాక్షత్రియా బ్రాహ్మణీషు క్రమేణా యోగవః క్షత్తా న్నుకామధమశ్చండాలశ్చవర్ణాం సంకరోయేషు జనయిత వ్యేషుతె వర్ణసంకరాః జాయంతే"

శ్లో॥ ఏకాంతరేత్వానులోమ్యా దంబష్ఠోగ్రా యథాస్మృతౌ
క్షత్తృవైదేహకౌ, తద్వత్ప్రాతిలో మ్యేపి జన్మని

కుల్లూక భట్టాచార్య వ్యాఖ్యానం:- ఏకాంతరేపి వర్ణే బ్రాహ్మణా ద్వైశ్య కన్యాయా మంబష్ఠః, క్షత్రియాచ్ఛూద్రకన్యాయా ముగ్రః; ఏతావానులో మ్యేన యథా స్పర్శాద్యర్హౌ; తద్వదేకాంతరే ప్రతిలోమజననేపి శూద్రాత్క్షత్రియాయాం క్షత్తా. వైశ్యా ద్బ్రాహ్మణ్యాం వైదేహః ఏతావపి స్పర్శాది యోగ్యౌ విజ్ఞేయౌ.

ఏకాంతరోత్పన్నయోః స్పర్శాద్యనుజ్ఞా—నాదనంతరోత్పన్నానాం సూత మాగధా యోగవానాం స్పర్శాది యోగ్యత్వం సిద్ధం భవతి. అతశ్చండాల ఏవైకః ప్రాతిలోమతః స్పర్శాదౌనిరస్యతె.

పై వ్యాఖ్యానపు తెలుగు అర్థం:—ఏకాంతర వర్ణమున అనగా-బ్రాహ్మణుని వలన వైశ్య స్త్రీకి బుట్టిన అంబష్ఠుడును, క్షత్రియుని వలన శూద్ర స్త్రీకి జన్మించిన ఉగ్రుడును, అనులోమ్యముచే ఎట్లు స్పర్శాదుల కర్హులై యున్నారో-అట్లే, ఏకాంతరులగు ప్రతిలోమజులు పుట్టునపుడును-అనగా;—

శూద్రుని వలన క్షత్రియ స్త్రీయందుపుట్టిన క్షత్తయు, వైశ్యునివల్ల బ్రాహ్మణియందు ఉదయించిన వైదేహుడును, వీరిరువురును స్పర్శాది యోగ్యులుగా తెలిసికొనదగిన వారు. ఏకాంతరోత్పన్నులకు స్పర్శాదులామోదింపబడుట వలన అనంతరోత్పన్నులైన సూతమాగధా యోగవులకు స్పర్శాది యోగ్యత్వము సిద్ధించుచున్నది. ఇందువల్ల చండాలుడు ఒక్కడు మాత్రమే ప్రతిలోముడగుట వలన, స్పర్శాదులందు నిరసింపబడు చున్నాడని భాష్యార్థము.

1. బ్రాహ్మణునకునూ వైశ్యస్త్రీకిని బుట్టినట్టివాడూ తందానతాన
అంబష్ఠుడంచు పేరుపెట్టబడె స్పర్శార్హుండటరా!! ,,
2. క్షత్రియునకునూ వైశ్యస్త్రీకిని జన్మించినవాడూ ,,
మాహిష్యుడంచు పేర్కొన బడెనూ-స్పర్శకుయోగ్యుడటా!! ,,
3. క్షత్రియునకునూ శూద్రస్త్రీకిని గల్గినట్టివాడూ, ,,
ఉగ్రుం డటంచు పేరుపెట్టిరీ స్పర్శకు తగునంటా!! ,,
4. వైశ్యునకునూ శూద్యస్త్రీకిని ప్రభవించినవాడూ, ,,
కరణు డంచునూ పిలువంబడెను అంట యోగ్యుడంటా! ,,
రెండవరక ప్రతిలోమ సంకరుల గురించి వినవయ్యా ,,
5. క్షత్రియునకునూ బ్రాహ్మణయువతికి బుట్టినట్టివాడూ ,,
సూతు డంచునూ పేరుపెట్టిరీ స్పర్శార్హుండటరా!! ,,
6. వైశ్యపురుషునకు బ్రాహ్మణ స్త్రీకి బుట్టినవాడయ్యా ,,
వైదేహుడంచు నామమియ్యబడె తగులవచ్చునటరా ,,
7. శూద్రపురుషునకు బ్రాహ్మణ స్త్రీకి గలిగినట్టి సుతుడూ ,,
చండాలుండని పేర్కొనబడె అస్పృశ్యుడంట యితడే ,,
ప్రతిలోమజన్మ కారణంబుగా అంత్యజుడట యితడూ ,,

— విమర్శ —

ప్రతిలోమజుడౌ వైదేహుంటూ స్పర్శార్హుండెట్లా? ,,
ఇదియేలాటి ధర్మశాస్త్రమో దేవుడెరుగవలెరా ,,
బ్రాహ్మణికిని క్షత్రియునకుబుట్టిన స్పర్శార్హతయెట్లా? ,,
బ్రాహ్మణికిని వైశ్యునకును బుట్టిన స్పర్శార్హత యెట్లా? ,,
బ్రాహ్మణికీ శూద్రునకూ బుట్టితె అస్పృశ్యుండెట్లా? ,,
పై మూడును ప్రతిలోమ జన్మలే కాదా! తమ్ముడా? ,,
ధర్మవిరుద్ధపు మతిభ్రంశపూ, వ్రాతలుగావటరా! ,,
తందానో తందాన తందనా తందనానతానా తందానతానా
తందనానబై దేవనందనానా తందానతానె తానెతందనాన॥

కథ:- విన్నావా తమ్ముడా! ఎంత అక్రమపు వ్రాతవ్రాశాడో భృగు మహర్షి? అనులోమ జనితులు అనగా తక్కువకుల పురులకు ఎక్కువ కుల స్త్రీల యందు బుట్టిన సుతులు మంచివాళ్ళేనట! వాళ్లను ముట్టితే యే దోషంలేదట! స్పర్శాది యోగ్యత్వం సిద్ధిస్తుందట!! అంటు కొనుట, కలిసిమెలిసి వ్యవహరించుట మొదలగునవి శాస్త్రసమ్మతము లట! అయినపుడు ఆసూత్రం ప్రకారమే శూద్రునికి బ్రాహ్మణియందు పుట్టినవాడూ అట్టిస్పర్శాదియోగ్యతగలవాడేగా! అనులోమ కారణంచేత యితడు అస్పృశ్యుడెట్లా? ఇతర అనులోమజులు స్పర్శార్హులెట్లా?

న్యాయసూత్రమూ ఒకటే, వ్రాసేవాడూ ఒకడే, వ్రాసేగంటమూ ఒక్కటే తాటాకూ ఒక్కటే-"చండాలు డొక్కడు మాత్రమే ప్రతిలోమజుడగుట వలన స్పర్శాదులందు నిరసింపబడు చున్నాడు"అని వ్రాయడం నిరంకుశంగా పక్షపాతంగా వ్రాసిన న్యాయ విరుద్ధపు జులుం వ్రాత కాదా! ఈ పిచ్చికూతను శాస్త్రసమ్మతమని అగ్రవర్ణులైన వారెల్లరూ మంచీ చెడ్డా విమర్శింను కోకుండా "గొర్రెదాటుగా" అందటూ, నాటి నుండి నేటి వరకు ఒకటే బొందలో గూలుచు సాటిమానవుల నణగ ద్రొక్కడం, హీనముగా తిరస్కరించడం, వెలిపెట్టడం సాగిస్తూ వస్తూన్నారు. అదే బలీయమైన హైందవాచారమై పోయి, భారతజాతి బలాన్ని క్రుంగదీసి, దేశాన్ని ముక్కలుచేసిందికూడా. అయ్యే స్పృశ్యే తనునాశనం చేయడానికి ఎన్నోసారులు భగవంతుడే అవతారా లెత్తాల్సి వచ్చింది! చివరికి అహింసా ప్రేమమూర్తియై అపరబుద్ధుడు గాంధీ ప్రబోధ ప్రచారఉపవాసాలతో దానివ్రేళ్ళు పెల్లగిలినాయి, అది సమూల వినాశంకాకముందే ఆయన కీ॥ శే॥ కావలసివచ్చింది, ఇక "కావలసిన పనిని గంధర్వులే తీర్చివేస్తార"ను లోకోక్తిలాగా, ఆ మహాత్ముని అనుయాయులు, ప్రబోధ చట్టశాసనాలద్వారా, అట్లువంగిన విషవృక్షాన్ని సమూలంగా నటికి వేస్తున్నారు కాంగ్రెసు ప్రభుత్వ రూపంగా!

ఆ మనుస్మృతి శ్లోకాలూ. వ్యాఖ్యాత వ్యాఖ్యానం, నావిమర్శ-విన్నా

వుగదా! ఆమనుస్మృతి వ్రాతలకు గొడ్డలిపెట్టువంటి స్వవచన వ్యాఘాత శ్లోకాన్ని ఆమనుస్మృతిలోంచేతీసి ఉదహరించి విమర్శిస్తా! దాని మజా చూడు. ఇదుగో ఆశ్లోకం.

శ్లో॥ చండాలాః కలిసమాశ్రిత్య జాయంతే బ్రహ్మయోనిషు
బ్రాహ్మణానేవ దూష్యంతి తత్రాపిశ్రోత్రియాన్ ద్విజాన్॥

ఇండలి సిగ్గుమాలిన అర్థంవిను:—

"చండాలురు—కలినాశ్రయించి బ్రాహ్మణస్త్రీలయందుబుట్టి బ్రాహ్మణులనే దూషించుతూ వుంటారు. అందులో పూర్వాచార పరాయణులైన ద్విజులను మఱీ తిట్టిపోస్తూవుంటారు" అని దాని అర్థం. ఆమనుస్మృతి చండాల వ్రాతలను ఖండించి పారవేయడానికి, ఆమనుస్మృతిలోని యీ వక్ర శ్లోకమే చాలును.

కథ-పాట తందానో తందాన తందానా-తందనానతానా-తందానతాన
వినరా తమ్ముడ మనుస్మృతీ మతి—పోయిన వ్రాతలసూ-తందానతాన॥
పుట్టకముందే చండాలురు కలినాశ్రయించుటెట్లో ,,
ఆశ్రయించి తమ బ్రాహ్మణ స్త్రీలకు బుట్టుటెట్లో బాబూ? ,,
పైగా, బ్రాహ్మణశ్రోత్రియులను దూషించు టెట్లో బాబూ? ,,
చండాలుర పుట్టుకతోనేగద కలిని ఆశ్రయింపూ ,,
పుట్టి. కలిని ఆశ్రయించి, బ్రాహ్మణ స్త్రీలకు బుట్టుటెటూ? ,,
పుట్టని బిడ్డకు పేరుపెట్టినా సామెతాయెగదరా!! ,,
తందానో తందాన తందనా-తందనానతానా-తందానతాన ,,
* అస్పృశ్యుడనగ—బ్రహ్మబంధువని, నిఘంటువులు సెప్పున్ ,,
దీనినిబట్టి ఆశ్లోకార్థం విమర్శించి చూడన్ ,,
కలిలో బ్రాహ్మణ స్త్రీలు వ్యభిచార కర్మసేతురనియూ ,,

---

*ఆంధ్ర వాచస్పత్య నిఘంటవు—సురియాణవు = మాల, చండాలుడు, బ్రహ్మబంధువు.

వారికి బుట్టెడు సంతానమెచండాలు రగుదురనియూ ॥తందానతాన॥
ఆ చండాలురె మాతామహులగు తాతయ్యల నెపుడూ ,,
అంకుతల్లులను గన్నందుకు బహుదూషింతురటంచూ ,,
ఆ శ్లోకంబున కర్థము చెప్పగ వచ్చును కాదటరా? ,,
ఇఁక, బ్రాహ్మణి శూద్రుల సుతుడొక్కడె చండాలుండెటురా,,
బ్రాహ్మణ స్త్రీలకు ప్రతిలోమజులె ల్లరుచండాలురుగా? ,,
ప్రతి లోమసూత్రి కారణంబునా - చండాలుడు పుడితే ,,
బ్రాహ్మణికిఁ క్షత్రవైశ్య పురుషుల పుత్రులుగా రెట్లా?? ,,
అర్ధ న్యాయము లొక్కటి యేగద విలోమ సూత్రముకూ! ,,
ఈ పరస్పర విఘాతపు వ్రాతలు ధర్మ శాస్త్రములురా?? ,,
ఇంకొక సంకర కుల సిద్ధాంతపు. స్పర్శార్హత వినరా!! ,,
సంకరుడౌ మాహిష్యునకును సం. కరస్త్రీ కరణికి నీ ,,
పుట్టిన వాడూ కరణ్యుండటా! స్పర్శార్హుండంటా! ,,
సంకర స్త్రీ పురుషుల పుత్రుండూ - స్పర్శా - ర్హుండగుచో. ,,
బ్రాహ్మణి సుక్షేత్రంబున బుట్టిన ఎట్లస్పృశ్యుడగున్??! ,,
స్వీయవచనవ్యా ఘాతంబుననూ - ఈన్యాయంబుననూ ,,
మనుస్మృతీ చండాలవాదము మంటగలిసె గదరా!! ,,
ఆకాలంబున బ్రాహ్మణ ప్రభావ మెదురులేనిదయ్యా! ,,
ఇష్టము వచ్చిన సంకరులకు బ్రహ్మత్వమొసగిరయ్యా! ,,
ప్రబల శత్రులౌ ఆది హిందువుల కస్పృశ్యత నిడిరీ! ,,
భారతంబునా మాల మతంగుని కధగల్పించిరయా! ,,
తీరని ద్వేష భావమెయింతకు, కారణంబు బాబూ! ,,
సిగ్గు లజ్జాభి మానహీనులై ధర్మ శాస్త్ర కర్తల్ ,,
చారిత్రక జ్ఞానంబు శూన్యమై కల్లలుగల్పించి ,,
పగ వారిని వంచింపదలచి తమ స్త్రీల శీలమునకే ,,
ఘాత తెచ్చి పెట్టిరిగద ఋషులు - మానహీనులగు చూ ,,

ఒక బ్రాహ్మణికీ ఒక్క శూద్రునకు బుట్టిన యొక్కండూతందానతాన
ఇంత జాతికే మూలపురుషుడగు ననుట సంభవంబా?? ,,
ఎందఱు బ్రాహ్మణ స్త్రీలుచెడి తేను ఇంతజాతియగురా?? ,,
నీతికి న్యాయంబునకు నిల్వనీ పాడు వ్రాతల వ్వీ! ,,
కాలదోషము పట్టెనుస్మృతులకు. కులభేదం బులకూ ,,
రెండు వేల ఐదువంద లేండ్ల నాటి వ్యవస్థలె వీ ,,
నవ భారత సాంఘిక నిర్మాణ వ్యవస్థ కంపవయా ,,
సవర్ణులైన బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్ర జాతుల్ ,,
సంకోచంబుల వీడి హరిజన సోదరులందఱ నూ ,,
మానవ ప్రేమతో మనవారలుగా-మన్నింపుడుబాబుల్ ,,
"మమైవాంశ మేజీవలోకమ"ను గీతా వాక్యమునూ ,,
గాంధి సూత్రములు సత్యాహింసల సారాంశముగనుచూ ,,
అస్పృశ్యతను మరచిపోయి హరిజనుల నందఱానూ ,,
ఎదలో జేర్చుక, సమానముగ గౌ, రవము చూపుడయ్యా! ,,
అస్పృశ్యతకూ ఆది కారణం ఆర్య క్రౌర్య ఫలమూ ,,
అనుచు మొదటనే చెప్పినానుగద ఆకథ వివరింతున్ ,,
తందానో తందాన తందనా తందనానతానా తందానతాన
తందనాన బై దేవనందనానా తందా నతానె తానెతందనాన॥

---

## (నిజమైన అస్పృశ్యతా మూలచరిత్ర)

### (మూడవ భాగము)

వంత:- పాల సముద్రాన్ని మధించి అమృతాన్ని వెలికి దీసి దేవతలకు బంచి పెట్టినట్లు, ఆర్యగ్రంధాలు అను పాలకడలిని మధించి సత్యామృతాన్ని వెలికిదీసి భూదేవతలైన మా బ్రాహ్మణులకూ, వారి సంప్రదాయమునే మన్నించి అస్పృశ్యతను ఇంకాపాటించుచున్న

కడమ మూగువర్ణాల వారికి పంచిపెట్టి పుణ్యం కట్టుకున్నావన్నయ్యా. 2500 ఏండ్లనాడు చారిత్రిక రహస్యము లెరుగని బ్రాహ్మణులు ఇష్టము వచ్చినట్లు కల్పించిన ధర్మశాస్త్రిలనే, నాటినుండీ నేటివరకూ మన బ్రాహ్మణాదిసవర్ణ సోదరులు పట్టుకొని ఊగులాడుతూ వచ్చారు. మిక్కిలి లోతుగా విమర్శించి చూచేసరికి ఆ వ్రాతలు, మానవులగు హరిజనుల మాటట్లుండ. బ్రాహ్మణ స్త్రీజాతినే కలుషితం చేసివేశాయి! హరిహరీ! పాపం శమించాలి!! కావున ఆ శాస్త్రిల కొక్కదండం సమర్పించి అసలు చారిత్రకంగా ఏమి జరిగిందో, ఈ హరిజన పూర్వులైన ఆదిమనివాసులను ఆర్యులింత పతితులనుగా జేయుటకు ముఖ్యకారణాలు, అందులకు ఆర్యగ్రంధ ప్రమాణాలు, అసలు ఛందాల శబ్దార్థం, దాని నానార్థాలు వినిపించి మా సందేహాలను పూర్తిగా తీసివేయాలి.

కథ:- సరేవిను.

తందానో తందానె తందనా-తందానో తందానె తందనా॥

* గడుసువారలౌ ఆర్యులతోడన్ ..
సాధువులైనను ఆదిమవాసులు ..
ఘోరయుద్ధముల్ సేసియు తుదికి ..
గెలువలేక గుహలల్లో చెట్లలో ..
దాగి, దాగుడూ మూతలాడుచు ..
గోరిల్లా యుద్ధములు చేయుచు ..
రాత్రులందు ఆకస్మికంబుగా ,,
ఆర్యగ్రామాల్ పైబడి కాల్చుచు ,,
ఆర్యస్త్రీలను ఎత్తుకపోవుచు ..
ఆర్యధాన్యముల దోచుకపోవుచు ..
ఎడతెరిపిలేని బాధలు పెట్టన్ ..

* ఋగ్వేదము 10-22-8

విసిగివేసారి ఆర్యజాతులు  తందానో తందానె తందనా
దొంగలంచును క్రూరులంచునూ ..
శత్రువులంచు ప్రచండు లంచును ..
మూర్ఖులంచు ముక్కోపులంచును ..
అర్థములు వచ్చు పేర్లుపెట్టిరి ..
‡ దశ్య దాస చండాల పదములన్ ..
అసురనార్య రాత్రించర పదముల్ ..
ప్రయోగించుచు మంత్రంబులలో ..
ఆదిమవాసుల నిందించిరి రా! ..
తమ దాడులకును లొంగిపోయిన ..
ఆదిమవాసుల దాసులుగాను ..
చేసికొనిరి. యదె శూద్రవర్ణము; ..
తమ దాడులకును లొంగక దాగిన ..
ఆదిమవాసుల నిశాచరులని ..
పట్టుకొనరాని దస్యులంచును ..
ముట్టుకొనరాని పాపులంచును ..
ధర్మబాహ్య ప్రవర్తనులంచూ ..
నాస్తికులంచును దొంగలంచును ..
సంఘదూరులగు అవర్ణులంచు ..
అజనులంచును అనార్యులంచు ..
శ్వపచులంచు చండాలురంచునూ ..
పట్టుపడని యొక అసుర సంఘముగ ..
బహిర్వాసమున క్రమగ్గుజాతిగా ..

‡ "ఓపూషుడా! మా ప్రయాణము నడ్డగించెడి యామోసగాండ్ర దూరముగా తరిమి వేయుము." "ఓ యిందా! మా చుట్టును దస్యులున్నారు వారు క్రతువులు చేయరు. వారసుర ప్రకృతులు. ఈ దాసుల సంహరింపుము !!

వేదగ్రంధముల వివిధ ఘట్టయుల తందానో తంనానె తందనా
ఆర్యమహర్షులు వర్ణించిరా ..
† వేదభాగమౌ బృహదారణ్యక ..
ఉపనిషత్తు వాక్యార్థము వినరా ..
"అంత్యజనంబులతో సంభాషణ ..
దర్శనాదులను చేయకూడదు ..
వారి సంసర్గ మతిపాపకరం ..
పాపాశ్రితులను ముట్టరాదనీ" ..
ఆవేదవాక్యమున కర్థమురా! ..
ఇదిగాకను మరియొక్క ప్రమాణం ..
క్రీస్తుపూర్వ మేడవ శతాబ్దినీ ..
* పాణిని మహర్షి వ్యాక్యార్థంబును ..
వినిపింతునిదే వినురతమ్ముడా ..
చండప్రచండ మతులౌవారును ..
నింద్యాచారులు గోహింస్రకులున్ ..
అయిన శూద్రజన బాహుళ్యంబుల్ ..
శ్వపాక జనులుగ చండాలురుగా ..
బహిష్కృతులైన అంత్య జనులుగా ..
వెలిపెట్టబడిరి ఆర్యుల చేతన్ ..
ఆయా యీ వాక్యంబుల సారం ..
ఆర్యవీరులకు లొంగనివారున్ ..
బహిష్కృతులునౌ శూద్రులెల్లరున్ ..
అంత్యజనులుగా, అస్పృశ్యులుగా ..

---

† "తస్మాన్నజన మియాన్నాంత మియాన్నేత్పాప్మాన మృత్యుమన్వాయానీతి." (బృహదారణ్యకో)

* శూద్రాణామని రవసితానామ్" పాణిన్యాచార్యులు.

రెండువేలేండ్ల పూర్వమునందే తదాందానో తందానె తందనా
సవర్ణ జనులకు దూరమగుచును ..
అస్పృశ్యులుగా చూడబడిరిరా ..
అదియొక వెలిసంఘముగా ప్రబలెన్ ..
విద్యాబుద్ధులు నాగరకతయు ..
గలిగిన సవర్ణ సంఘంబులతో ..
గలియని కారణమున అస్పృశ్యుల్ ..
విద్యాబుద్ధుల వెనుక బడిరి రా ..
అనాగరకులై అజ్ఞానులునై ..
అల్పవృత్తులకు బాల్పడిరయ్యా ..
సవర్ణ జనులే వీరినెల్లెడస్ ..
అధః పతితులనుజేసి వేసిరీ! ..
బహిర్వాసముల గ్రమ్మజేసిరీ! ..

— సారాంశము —

తందనాన బై దేవనందనానా తందానతాన తానెతందనాన॥
సారాంశంబును వినర తమ్ముడా ..
ఆర్యఋషులపగ మొదటికారణం ..
సంఘబహిష్కృతి రెండవ కర్జం ..
ఈ రెండు ముఖ్యకారణంబులా ..
గుహావాసులూ భ్రష్టశూద్రులూ ,,
సవర్ణ సంఘంబులకు దూరమై ..
సదాచారముల వాసనలేకన్ ..
అల్పకార్యముల పాలైరనుచూ ..
తాత్పర్యంబును గ్రహియింపుమురా ..
ఈ చర్చకు సారాంశము వినరా ..

కర్మచండాలురే వీరలనీ తానె తందనాన॥
చండాల జాత్యులసలే కారని ..
పంచమవర్ణం కల్పితంబనీ ..
అస్పృశ్యత మానవలోకంలో ..
గల్పింప బడిన అన్యాయంబని ..
ఈ శాస్త్రచర్చ సారాంశమురా! ..

— కర్మ చండాలురు-"చండాల బ్రాహ్మణులు" —

తందనాన బై దేవనందనానా తందానతాన తానెతందనాన॥
కర్మచండాలురన్ని కులములఁ ..
గలిగియున్నారు. సవర్ణ జనులై ..
మద్యపానమును జేసెడి వారల్ ..
మాంసభక్షణము చేసెడి వారల్ ..
వ్యభిచారంబులు సేసెడివారల్ ..
పరకుల కాంతల జెరిపెడి వారల్ ..
నీచస్త్రీలను మరిగెడి వారల్ ..
నీచ కార్యముల జేసెడి వారల్ ..
దొంగ పనులను జేసెడి వారల్ ..
కూటసాక్ష్యములు సెప్పెడి వారల్ ..
లంచగొండులై బ్రతికెడు వారల్ ..
భ్రూణహత్యలు చేసెడి వారల్ ..
మాతాపిత్రుల జంపెడు వారల్ ..
అన్నదమ్ములను వధించువారల్ ..
పరద్రవ్యంబుల హరించువారల్ ..
చాటుగర్భములు చేసెడివారల్ ..
అసత్యంబులను బలికెడి వారల్ ..

మోసముచేసి బ్రతికెడి వారల్ తానెతందనాన
హింసాకర్మల మరగిన వారల్ ..
భూతదయను లేకుండెడివారల్ ..
పరుల యశస్సున కోర్వని వారల్ ..
స్నానసంధ్యలూ మానినవారల్ ..
దేవుడు లేడని వదరెడి వారల్ ..
దేవుని నామము నుడువని వారల్ ..
భగవధ్యానము సేయనివారల్ ..
కులగోత్రంబుల వీడిన వారల్ ..
జందెముల దీసివేసిన వారల్ ..
మానవత్వ హీనులునౌ వారల్ ..
కర్మచండాలురై జగంబులో ..
అన్ని కులములన్ కొందఱు కొందఱు ..
సవర్ణములలో గలరుగాదురా! ..
తందానో తందాన తందనా తందనానతానా తందానతాన తానెదందనాన
* బ్రాహ్మణులలౌ చండాల బ్రాహ్మలు-తందానో తందానతందనా
గలరని "వాచస్పత్య"మనునురా ..
ఎట్టివారలో చెప్పెదవినరా ..
"శస్త్రాస్త్రధనుర్ధరులౌ విప్రుల్ ..
పరధనాపహారులునౌ విప్రుల్ ..
పరదారాగమనులునౌ విప్రుల్ ..
హింసాపరులౌ క్రూరబ్రాహ్మణుల్ ..
పరద్రవ్యాప హారణ విప్రులున్ ..
చండాల బ్రాహ్మణులుగదెల్పెన్ ..

---

* "చండాల బ్రాహ్మణులు"

(వీరుదశవిధ బ్రాహ్మణులలోనివారు) ఆంధ్రవాచస్పత్యము.

* మహాభారతము కూడ చెప్పెరా-తందానో తందానె తందన
కర్మచండాలురింత కంటెను ..
హీనులౌదురా? తెల్పుతమ్ముడా ..
తందనాన బై దేవనందనానా తందానతానె తానెతందనానా

..(చండాల శబ్దనిర్వచనం)..

వేదకాలపూ "చండాల పదం" తందానో తందానె తందనా
నిర్వచనంబును వినురతమ్ముడా ..
"చండ + ఆలః = చండాలః" రా ..
"చండ" మనగ "తీక్ష్ణం"బని యర్థం ..
"ఆల" మనగ 'యుద్ధమ్మ'ని యర్థం ..
"చండాలః" పద నిర్వచనంబు ..
'తీక్ష్ణమైన యుద్ధము కలాఁడు'గా ..
తీక్ష్ణ యుద్ధమన క్రూరయుద్ధము ..
తీక్ష్ణమైన యుద్ధంబులు సేసి ..
రేయింబవళ్ళు ఆర్యదళములకు ..
చెప్పరాని బాధలు పెట్టుటచే ..
ఆదిమ వాసుల కార్యమహర్షుల్ ..
"చండాలు" రంచు పేరు పెట్టిరీ. ..

— స్మృతులకాలపు చండాల శబ్దార్థం —

స్మృతుల కాలమున "చండాలపదం" ..
పూర్వ చరిత్రను విస్మరించియూ ..

---

* "అనేక జన్మంబుల నొకప్పుడు బ్రాహ్మణత్వంబునొందియుం గొందఱు ధన వాంఛా పరస్త్రీ విషయలోలురై తదాచారంబులు దిగవిడిచి చెడుదురు."
(మహాభారతం అను. ప. 97)

క్రొత్త అవతార మెత్తిందయ్యా  తందానో తందానె తందన
స్మృతుల కర్తలౌ 'లాయర్లం'తా .
అంకుపురాణాల్ గల్పించిరయా ..
విప్రస్త్రీ శూద్రుల అంకునకూ ..
'చండాల' పదము ముడిపెట్టిరయా ..
ఆ గాథ యెల్ల విన్నావుగదా! ..
తంనానో తందానె తందనా తందనానతాన తంనానతాన॥

♦ ఆధునికకాల ఛండాల పదం ♦

* నీచార్థంబున 'ఛండాలపదం' తందానో తందానె తందన
ఈ కాలంబున వాడుదురుగదా ..
"పక్షీణాం కాకీ చండాలీ" .
అనెడు మాటను వినలేదటరా! ..
† నింద్యార్థంబున చండాలపదం ..
విశేషంబుగా వాడుదుము గదా! .
దీనికి నానార్థంబులు వినరా ..

‡‡ —♦ చండాల పదం నానార్థాలు ♦—

"చండాలవల్లకీ" యన వీణె; ..
"చండాలిక" యన పార్వతి, వీణె. ..
మాలస్త్రీ, నీలిరంగు, దుర్గ, ..
అనెడినానార్థములు గలవయ్యా! ..

---

* ఇల్లంతాచెత్తా చెదారం కాగితపు ముక్కలు పుల్లలతో నిండివుంటే 'చీ! చీ! ఇల్లంతానానా ఛండాలంగా వుంది వూడ్చివేయాలి అంటాము.

† ఎవడైనా తప్పుపనిచేస్తే చాటున "చండాలుడు. చండాలపు వెధవ" అని నిందిస్తాము. దుర్మార్గుడైన వానిని "వాడు పరమ చండాలుడు"అంటాం.

‡‡ చూడు-ఆంధ్రవాచస్పత్యం, శబ్దరత్నాకరం, శబ్దార్ణవము.

చండాలజాతి యనెడునట్టిది తందానో తందానె తందనా
పదునాలుగవ శతాబ్దమునుండీ ,,
* అష్టాదశ (18) వర్ణంబులలోన ,,
ఒక వర్ణముగా గ్రహింపబడెరా! ,,
పంచమ (5వ) వర్ణంపేరు మారెరా, ,,
చండాలుడనగ నానార్థాలు:- ,,
† మాల, మాదిగ, మంగలివాడు, ,,
బోయ, శ్వపచుడు, బ్రహ్మబంధువు ,,
పుల్కసుండు, పంచముడు-మొదలుగా ,,
ఎన్నో నానార్థములు గలవురా! ,,
తందానో తందానతందనా-తందనాసతానా-తందానతాన తానె తందనానె॥

— సారాంశం —

వేదకాలపూ సాంఘిక స్థితులూ-తందానో తందానె తందనాన
స్మృతులకాలమున మారెను గదరా! ,,
స్మృతులకాలపు మతసాంఘికముల్, ,,
బౌద్ధకాలమున మసైపోయెన్! ,,
ఆచారవ్యవహారములన్ని ,,
తారుమారులై తలక్రిందులయెనె! ,,
ఏకార్థమునన్ వెలయు శబ్దముల్ ,,
నానార్థములై గ్రంథజాలముల్ ,,
నానాటను రచియింప బడెనురా! ,,
కులములు, కులనామంబు లెల్లనూ ,,
పెక్కురీతులా పేర్లతో వెలసెనె! ,,

* చూడు ఆంధ్రవాచస్పత్యము; సూర్యరాయాంధ్ర నిఘంటువు.

† చూడు ఆంధ్రవాచస్పత్యము; శబ్దార్ణవము.

ఈ యిర్వదవా శతాబ్దమందు  తందానో తందానె తందాన
గాంధియుగము ప్రారంభముతోనే ,,
స్మృతుల కాలపు చండాలముకూ ,,
వెట్టితలలు వేసిన కులములకూ ,,
అస్పృశ్యతకూ వినాశ కాలం ,,
ప్రాప్తించినది గదరా తమ్ముడా! ,,

శంకరగురు చండాలశంకరుల సంవాదము వినరా॥తందాన॥
తందానాన బై దేవనందనానా తందానతాన తానె తందనాన॥

వంత:- అన్నా! నీ దయవల్ల, కేవలను అన్యాయ కల్పితమైన అస్పృశ్యతా పూర్వ కథంతా విన్నాను. "చండాల" పదం అర్థం మను స్మృతి నాటికీ ఈనాటికీ ఏయే వేర్వేరు అవతారా లెత్తిందో-దానికి ఏయే నానార్థలు వెలసినాయో సప్రమాణంగా చెప్పావు. దాంతో చండాలకు లారమే ఎగిరిపోతోంది. అస్పృశ్యతా నివారణార్థమైకూడా అవతరించిన మహాత్ముడు భారతీయుల కీవిధంగా ప్రబోధించి మేల్కొల్పాడు:-

"అస్పృశ్యత యనేది హిందూ మతమునకు వేరుపురుగు. కల్పితా చారం. ఈయస్పృశ్యత యిట్లేయుంటే, హిందూమతం, జాతీ, క్రమంగా నశించి పోగలవు. అస్పృశ్యత సీదాగా సమూలంగా నశిస్తేనేగాని హిందూ మతం జాతి బలపడవు. వృద్ధికిరావు" ఇట్లు నెత్తిన నోరుపెట్టుకొని మొఱపెట్టాడు మహాత్ముడు. అయితే అన్నయ్యా! శంకరా చార్యుల వారికిని, చండాల శంకర దేవునకునూ ఏదో సంవాదం జరిగిందన్నావు? దాన్ని వినిపించి, దానితో ఆనాడే దేశంలోని అస్పృశ్యతా నివారణమేల పూర్తిగా సమూలంగా కాలేదో చెప్పు!

# శ్రీ మచ్ఛంకరాచార్య చండాలరూప శంకర దేవుల సంవాదమను ఇతిహాసము.

(నాలుగవ భాగము)

కథ:- తమ్ముడా! యజుర్వేదాదుల కాలంలో (క్రీ. పూ. 1400-100 వఱకు) కల్గిన వర్ణాంతర వివాహములవల్లనూ, స్వేచ్ఛావిహారాలవల్లనూ క్రమంగా వర్ణసంకరం యేర్పడి, స్మృతుల కాలంనాటికి హిందూసంఘం చాల కలుషితం అయినమాట నిజం. అది ఆర్యమతమైన వైదిక మత దోషంకాదు. స్వేచ్ఛా ప్రవర్తనవల్ల ఆ ఘోరం జరిగింది. అప్పటి స్థితి యది. కావున అస్పృశ్యతకు నాటిమతమే కారణం కానేరదు. *స్వామి వివేకానందుడు చెప్పినట్లు "మానవాత్మ విశిష్ట గౌరవాన్ని గూర్చి, హిందూమతం చెప్పినంత ఘనంగా మరియే మతమూ ప్రబోధింపలేదు. పేదసాదలగు 'దరిద్రనారాయణు'ల కంఠములమీద అడుగుబెట్టి, హిందూమత ధర్మం అణగ ద్రొక్కిన చందంగా, ప్రపంచలోని మరియే యితర మతమూ త్రొక్కలేదు! దీనికి మతం తప్పు కాదు. డాంబిక ఋషులూ (స్మృతి కర్తలు), దుర్బోధలుచేయు కృత్రిమమునులూ ఈ ఘోరానికి ముఖ్యకారకులు."

అట్టి కృత్రిమ సంస్కర్తలగు స్మృతికర్తలు ధర్మసూత్రాలను వ్రాసి, శూద్రకులమను ఆదిమవాససంఘములోని యొకభాగమునుగూర్చి చాల నింద్యముగ అంత్య జనకులంగా శాసించిరి, కాని తర్వాత క్రీ. పూ. 600 కాలంలోబుద్ధుడు, క్రీ.శ. 7 వ శతాబ్దమున శంకరాచార్యులు. 11 వ శ॥న రామానుజాచార్యులు,ఇట్లే మధ్వస్వామి, రామకృష్ణపరమహంస,

---

* "No religion preaches the dignity of humanity in such lofty strains as Hinduism, and no religion on earth treads upon the necks of the poor and the low in such a fashion as Hinduism. Religion is not at fault but it is the Pharisies and the Sedducees."

Vivekananda Swamy.(On Religion)

వివేకానందుడు, తుకారాంబాబా, కబీరు, నానక్, చైతన్యప్రభుమొదలగు మహాయోగులు మానవులలో అస్పృశ్యత, ఘోరమైనతప్పు అని ప్రబోధిస్తూవచ్చారు. మఱియు, హైందవ మతస్థులైన భారతీయులలో, స్పృశ్యులు(సవర్ణులు), అస్పృశ్యులు (అంటరానివారు)అను చీలిక సృష్టి సత్యవిరుద్ధమనీ, మానవత్వంలేని ఘోరకార్యమనీ-ఆరెంటినీ ఏకంచేయుటకై ప్రయత్నించి, కొంత విజయము పొందియు, తుదికి, విఫలులయ్యారు. అందుకు ముఖ్య కారణం, పరమ సనాతనులమని పేరు పెట్టుకొనిన పుణ్యులగు అగ్రవర్ణులలో పలువురు అంధప్రాయంగా, మొండిపట్టుగా, కాలముతీరిన ధర్మశాస్త్రములగు, స్మృతులను ఇంకాపట్టుకొని అంటరాని తనమును మరింత బలపరచి, ఇతర సవర్ణులనుగూడ అంధప్రాయులచేయుటయే యని మహానుభావు లెల్లరు నిశ్చయించినదే గదా!

అంటరాని తనమును పాటించుట మానవత్వము కాదనీ, మూర్ఖతయనీ, సత్యవిరుద్ధమనీ సాక్షాత్ కాశీ విశ్వనాధుడు, శ్రీ ఆది శంకరాచార్యుల వారికి చండాలరూపంతో ప్రత్యక్షంగా ప్రబోధించిన ఘట్టం-తరువాతి శంకరపీఠాచార్యులు వ్రాసిపెట్టియున్నారు. ఆ పవిత్ర చారిత్రమును విను.

కథ-పాట. తందానతానా తానతందనానా తందానతాన

విననోరి సవర్ణ భారత పుత్రాడ ,,
క్రీస్తువెనుక అది ఏడవ శతాబ్దం ,,
కలుషిత హిందూ, మతోద్ధరణార్థం ,,
శంకరాచార్యులు, అవతరించారూ ,,
నాస్తిక మతముల ఖండించి వేశారూ ,,
జీవేశ్వరుల అద్వైత మతమునూ ,,
దిగ్విజయంతో స్థాపించి వేశారూ ,,
ఈశ్వరాంశలే జీవాత్మలన్నారూ ,,

ఉపనిషత్తులా భాష్యం వ్రాశారూ    తందానతాన
* దేహమె ఈశ్వరాలయ మన్నారూ    ,,
జీవుడె సనాతన దేవుడన్నారూ    ,,
జీవేశ్వరులా ఐక్యం దెల్పాలూ    ,,
జీవకర్మ దైవార్చన మన్నారూ    ,,
కుల మతములాత్మకు లేవన్నారూ    ,,
ఇంత జ్ఞానియయ్యు అస్పృశ్యతాభావం వదలాకుండేరా - తం.
తందానతానా తానతందనానా తందానతాన
తందనాన బై దేవనందనానా తందానతాన

వంత:—అన్నయ్యా! అంత మహాయోగియై, యతీశ్వరుడై, మహా ప్రవక్తయైన ఆదిశంకరస్వామియే అస్పృశ్యతా శంక కలిగియుండెనా?! ఏమి యాశ్చర్యం! అది మఱి ఎట్లారహితమైయింది? ఇదంతా కట్టు కథలాగా కనిపిస్తోందే?

కథ:— భళానోయి భాయి తమ్ముడా భలోక్తి కాదిది నమ్మరా
† ఒకనాడు శంకరాచార్యులూ    -సై-
కాశీక్షేత్రము నందొకా    ,,
వీధిగుండా పోవుచుండగా    ,,
జగన్నాథుడైన, దేవూడూ    ,,
కాశీవిశ్వేశ్వరు, డప్పుడూ    ,,
మాయా చండాల, రూపుతో    ,,
ఆచార్యునకు సమీ, పంబుగా    ,,

---

* 1. "దేహో దేవాలయ ప్రోక్తో జీవో దేవః సనాతనః"

2. "ఆత్మాత్వం....శరీరం గృహం, ....శంభోత వారాధనం"

† శ్లో॥ కదాచిచ్చం కరాచార్యః కాంపురి ప్రితీం యయౌ
చండాల రూపిణం దృష్ట్వా గచ్ఛగచ్ఛేతి చాబ్రవీత్.

మీదిమీదికి వచ్చుచుండగా సై
సహింపజాలక స్వామియు, ,,
'ఓరోరి! చండాలా! దూరంపో! ,,
ఓరి! అస్పృశ్యుడ తొలగిపో!' ,,
అని కఠినంబుగా, బల్కగా, ,,
చండారూపుడౌ దేవుడూ ,,
తొలగాక యిట్లు ప్రశ్నించెరా ,,
భళానోయి భాయి తమ్ముడా! ఛలోక్తి కాదిది నమ్ముర॥

వంత:— మానవాత్మల హృదయాలలోనుండెడు విశ్వనాథుడీవిధంగా చండాల అవతారంతో, బ్రాహ్మణుడైన శంకరాచార్యులను తాకబోవడం అతివిచిత్ర సంఘన! వైదిక మతస్థుడైన, అయ్యతీశ్వరుని హృదయ కళంకం, బోదోలుటకై అట్టి లీల గావించెను గాబోలు! స్వామి దూరంగా పొమ్మంటే చండాల శంకరుడేమని ప్రశ్నిస్తాడూ?

కథ:— తందానో తందాన తందనా తందనానతానా తందానతానా॥
అప్పుడు చండాలు డయ్యతీశ్వరుని యిట్టుల ప్రశ్నించె తం.
* "ఓ యతీశ్వరా! దూరము పొమ్మని శాసింతువదేలా? ,,
నీవలె నేనూ సాటి మానవుడగానా? సెప్పుమయా? ,,
'చండాలా!' యని తిరస్కరించీ పలుక నాయమయ్యా? ,,
బమ్మము నెఱిగిన బాపనసామికి చండాలుండెవడూ? ,,
బాపనత్వము చండాలత్వము దేనికొ సెపుమయ్యా? ,,
చండాలము దేహంబా? ఆత్మయ? తెలియసెప్పుమయ్యా? ,,
ఈరెండిఁటిలో ఏది అశుచియని తొలగింతువు సామీ? ,,
నాదేహము చండాలంబగుచో నీదేహము కాదా? ,,

* శ్లో॥ అన్నమయా దన్నమయం. అధవా, చైతన్యమేవ చైతన్యాత్
యతివర! దూరీకర్తుం వాంఛసి కింబ్రూ హిగచ్ఛగచ్ఛేతి.

* పుట్టుకతోనే మైలకొంప యిది శుచియగు టెట్లయ్యా ? తందానెతాన
"సవా ఏష పురుషోన్న రసమయా ఇతి" యను శ్రుతివినవా? ,,
"అన్నం బ్రహ్మాస్వరూసమ"నెడి ఉపనిషత్తుగనవా ? ,,
భూమిని బుట్టిన అన్న రసమునా, స్త్రీపురుషులలోనూ ,,
శోణితంబు శుక్లంబు వృద్ధియై, కలిసి, సంతు పుట్టుగా ,,
సకల ప్రాణులకు, ప్రకృతి సహజమౌ, దేహతత్వమిదెగా! ,,
అన్నమయమైన, నాశరీరమే చండాలంబంటే, ,,
అన్నమయమైన, నీ దేహమునూ చండాలంబు గదా ! ,,
అన్నవికారంబైన నీదు దేహంబే శుచియైనన్, ,,
అన్నవికారంబైన నాదు దేహంబు కూడ శుచియౌ! ,,
సృష్టి సత్యమూ ధర్మమొక్కటా? రెండా చెపుమయ్యా? ,,
నీదేహసృష్టి, శుచియెట్లయ్యెగా? నాది యెట్లుకాదూ? ,,
పృధగ్రూప దేహాల పుట్టుకా పృధివి భూతగుణమూ ,,
పై పైశుచులతో ప్రకృతి దేహమూ పవిత్రమేయగుచో, ,,
నీనా దేహద్వయము పవిత్రం, బైనదే గదయ్యా ,,
దేనియందు అస్పృశ్యతఁ జూచీ దూరము పొమ్మంటీ ? ,,
ఒకవేళ నాదు ఆత్మయశుచియని దూరము పొమ్మంటే ,,
శుద్ధచైతన్యమైన ఆత్మయూ నీ, నాలో వేరా ? ,,
సర్వభూతస్థుడైన యాత్మయెల్లపుడు శుద్ధుడేగా ? ,,
"అహంబ్రహ్మ" ప్రకాశంబేగద, నేను నీవు మనమూ ! ,,
ఆత్మయేకము నిత్య మచలము సనాతనంబుగదా ! ,,
కావున నేనను ఆత్మయు, 'నీవను' ఆత్మయొకటెకాదా? ,,
'నేన' స్పృశనంటే 'నీవును' అస్పృశ్యుండవుగా ! ,,
స్పృశ్యాస్పృశ వీవంటే నేనూ స్పృశ్యాస్పృశుడగానా? ,,

* నచర్మనో నరక్తస్య నమాంసస్య నచాస్థినః.
నజాతిరాత్మ నోజాతిర్వ్యవహార ప్రకల్పితా॥ (నిరాలంబోపనిషత్)

దేహాత్మల తత్వం బిట్లుండగ కావలెనని నన్నూ - తందానతాన
పో! పో! దూరం పొమ్మంటివిగా! ఏటిధర్మ మయ్యా? ,,
తందనాన బై దేవనందనానా తందానతానా తానతందనాన॥ ,,
* ప్రత్యగాత్మ తా అలలులేని యాసముద్రంబువలెనూ ,,
నిర్విషయంబై, సహజానం దాఖండ బ్రహ్మంబూ ,,
అట్టి బ్రహ్మమందున, చండాలుడు బ్రాహ్మణుడను భేదం ,,
స్వయంకృతముగా దెచ్చుకొన్నట్టి భ్రమప్రమాదంబే; ,,
గంగాజలమున ప్రతిబింబించిన, సూర్యబింబమునకూ ,,
చండాలవాడ ఘటజలంబులా, ప్రతిబింబితరవికీ ,,
సహజభేదమూ లేకనె భ్రమచే వేరు సూర్యులట్లూ, ,,
బంగరు కుండలొ మట్టి కుండలో ఏకాంబరమయ్యా ,,
ఘటభేదంబున అంబరద్వయ భ్రాంతి కలుగునట్లూ ,,
సర్వభూతస్థమైన ఆత్మయేకం, బఖండమయ్యా, ,,
దేహదేహముల బహువిధంబులై తోచుభ్రాంతివలనాం ,,
ఆట్లే, మనయుభయాంతః కరణాల్ భ్రాంతివల్ల రెండై ,,
బ్రాహ్మణాత్మయని శ్వపచునాత్మయని భ్రాంతిఁదోచు (వెరై),,
"ఏకమేవాద్వితీయం బ్రహ్మం"బను వాక్యము వినవో? ,,
యతీశ్వరా! మన దేహములాత్మలు అద్వైతంబనవో" ,,
అనుచు సర్వభూతాంత రాత్ముడౌ పరమ శివుడు పలికీ ,,
ఆశ్చర్యంబుగ అంతర్ధానుండయ్యె స్వామి యెదుటా!! ,,
నిశ్చేష్టితుడై గురుదేవుండు ధ్యానముద్రితుండై ,,
నాకు తగని 'అస్పృశ్యతాభావ' మును దూరముసేయన్ ,,

---

* శ్లో॥ ప్రత్యగ్వస్తుని, నిస్తరంగ సహజా నందావ బోధాంబుధౌ
విప్రోఽయం శ్వప చోయ మిత్యపి మహా౯కోయం విభేదభ్రమః
కింగంగాంబుని బింబితేంబర మణౌ చండాలవీథీపయః
పూరేవాంతర మస్తి కాంచన ఘటీ మృత్కుంభయోర్వాంబరే॥

విశ్వేశ్వరుడే అస్పృశ్యుండై పరమార్థము దెల్పెన్ తందాన
అనుచు "మనీషాపంచకం''బను ఐదు శ్లోకములనూ ,,
హృదయంబున తా నిశ్చయించిన ఆత్మానుభవంబుఁ ,,
ఆశుకవిత్వముగాను జెప్పెను అభేద తత్వంబుఁ ,,
"చండాలుడైన, బ్రాహ్మణుడైనను, నాబుద్ధికి గురుడే" ,,
అని తన నిశ్చయమనీష దెల్పెను శంకర గురుడంతఁ ,,
ఆశ్లోకపంచ కంబులో రెండూ శ్లోకంబులు వినరా ,,
తందనో తందాన తందనా తందనానతానా తందానతాన
తందనాన బై దేవనందనానా తందానతాన తానె తందనాన॥

1. శ్లో॥ జాగ్రత్స్వప్న సుషుప్తిషు స్ఫుటతరా-యాసౌ విదుజ్జృంభతే
యాబ్రహ్మాది పిపీలికాంత తనుషు ప్రోతాజగత్సాక్షిణీ
సైవాహం, నచదృశ్య వస్త్వితి దృఢప్రజ్ఞాపి యస్యాస్తిచేత్
చండాలోస్తు. సతుద్విజోస్తు గురురిత్యేషా మనీషామమ॥

తాత్పర్యం:- "జాగ్రిత, స్వప్న, సుషుప్తి (గాఢనిద్ర)-వీనియందు, జ్ఞానస్వరూపమగు ఏ ఆత్మ స్పష్టముగా ప్రకాశించుచున్నదో, బ్రహ్మ మొదలు చీమ వఱకు గల సకల దేహములందు ఏది వ్యాపించి సర్వ జగత్తునకు సాక్షిగా నున్నదో, అట్టి జ్ఞానస్వరూపమగు ఆత్మయే "నేను"గాని, దేహేంద్రియాది దృశ్యవస్తువులేవీ "నేను కాదు" అనెడి దృఢజ్ఞానము ఎవ్వనికి గలదో అతడు, మాలవాడైననూ, బ్రాహ్మణుడైననూ, నాకు సద్గురుడే. ఇది నా నిశ్చితాభిప్రాయము"అని, తా॥

2. శ్లో॥ బ్రహ్మైవాహమిదం జగచ్ఛ సకలం, చిన్మాత్ర విస్తారితమ్
సర్వం చైతదవిద్యయా, త్రిగుణయా, సేశమ్మయా కల్పితమ్
ఇత్థం యస్యదృఢామతి స్సుఖతరే నిత్యేపరే నిర్మలే
చండాలోస్తు సతుద్విజోస్తు గురురిత్యేషా మనీషామమ॥

తాత్పర్యం:- ఎవ్వడు, సచ్చిదానంద నిత్యనిర్మలమైన ఆత్మయే నేను అను భావన గలిగి, దృశ్యమైన (కనబడునట్టి) దేహాది సకల

ప్రపంచమూ మాయాకల్పితమనీ మిధ్యయనీ, నేను కాదు అను దృఢ భావము కలవాడో అతడు చండాలుడేగాని, బ్రాహ్మణుడేగాని నాకు గురుదేవుడే యని నా నిశ్చితాభిప్రాయము" అని తా.

వంత:- ఆహా! వేదవేదాంత సారమంతా నిండియున్నది గదా యీ రెండు శ్లోకాలలో! విద్యావినయజ్ఞాన సంపన్నుడు చండాలుడేగాని బ్రాహ్మణుడేగాని తనకు గురుదేవుడేనని శంకరాచార్యులంత మహా ప్రవక్త తమయొక్క నిశ్చయమనీషను వెల్లడించినప్పుడు ఇకమా, సవర్ణుల మాటెంత? శివుడు ఆస్వామికి ఉపదేశించిన సత్యమిది. ఈ సత్యాన్నే తానుదృఢంగా విశ్వసించి, లోకానికిచాటాడు శంకరాచార్యులు ఇట్లు మహాత్ముడైన శంకరాచార్యుల చరిత్ర అస్పృశ్యతా నివారణను గూర్చి ప్రబోధించుచుండ, మాసవర్ణులింకనూ శంకపీడకుండుట విచారకర మన్నయ్యా! అది మూర్ఖలక్షణ మనిపిస్తోందిగాని విద్యావినయ లక్ష ణము, సజ్జన లక్షణము అనిపించుకొనదు గదా! భారత మతంగకధ, స్మృతులు-మన్నైపోయాయి యీ అద్వైత సత్యంతో!!

కథ:– నీ హృదయ పరివర్తనానికి ముందుగా సంతోషిస్తున్నాను విను.

—( ప్రవక్తలు – అస్పృశ్యత )—

పాట:- తందనాన తం, దాస తందనానా తందాన

స్వార్థపరులకూ లోకంబెట్లైనా ,,
తాము మంచిగా వుంటే చాలుగా ,,
జాతీబలమూ, నాశమైపోటూంటే ,,
సవర్ణులారూ చీమైన గుట్టాదూ ,,
అగ్రవర్ణులా, స్వాతిశయంబూనూ ,,
స్వార్థపరత్వము, పరపీడనమూనూ ,,
అస్పృశ్యతనూ, పెంచీవేశాయీ ,,
కోట్లకొలది అస్పృశ్యులు పెటిగారూ ,,

తందనాన తందాన తందనానా      తందాన
తందనాన భై దేవనందనానా      ,,
విద్యావినయ సంపన్నులౌ వారూ      ,,
ఉచ్చనీచముల భేదం లేకానూ      ,,
సమభావంబున మానవు లందాఱ      ,,
చూడ, ధర్మంబని, కృష్ణుడు దెల్పినా:      ,,
తందనాన తందాన తందనానా      ,,
తందనాన భై దేవనందనానా      ,,
సమానసత్వం భైనా "సుసంఘం      ,,
శరణంగచ్ఛామి" యనూ శరణంబునా      ,,
బుద్ధుడు దివ్యసందేశ మిచ్చినా;      ,,
తందనాన తందాన తందనానా      ,,
తందనాన భై దేవనందనానా      ,,
జీవూల దేహాత్మలలో భేదాలూ      ,,
హెచ్చుతగ్గులూ ఎంచారాదంచూ      ,,
అస్పృశ్యతకూ స్థానమే లేదంచూ      ,,
విశ్వనాథుడే వచ్చితెల్పినా!      ,,
తందనాన తందాన తందనానా      ,,
తందనాన భై దేవనందనానా      ,,
చండాలుడేగాని బ్రహ్మణుడేగానీ      ,,
బుద్ధిజ్ఞానములు గలిగిన 'గురుడం'చూ      ,,
ఆదిశంకరాచార్యులు దెల్పినా,      ,,
విష్ణువు నర్చించు శ్వపాకుడైనానూ      ,,
బ్రాహ్మలకంటెను శ్రేష్ఠుడంచూనూ      ,,
రామానుజస్వామి చాటిచెప్పినా;      ,,
ఆత్మ సంస్కారం గలవాడెవడైనా      ,,

ఉత్తమ స్థానం పొందానర్హుండే తందాన
అనుచూను మధ్వాచార్యులు చెప్పినా ,,
తందనాన తందాన తందనానా ,,
తందానాన బై దేవనందనానా ,,
శివునండూ భయభక్తులు గలవాడూ ,,
ఏజాతియైనానుశివదేవు నర్చింపా ,,
అర్హుడంచు పండితారాధ్యుడేగాక ,,
అట్లే బసవేశ్వరుడూ దెల్పినా ,,
తందనాన తందాన తందనానా ,,
తందనాన బై దేవనందనానా ,,
భక్తియే ముక్తికి సాధనమంచునూ ,,
సంత్ తుకారాంబాబా చెప్పినా; ,,
ప్రేమభావమే, దైవభక్తియంచూ ,,
మానవాత్మలకు, భేదం లేదంచూ ,,
ఎవ్వడైన ముక్తి కధికారి యౌనంచూ ,,
చైతన్యమహరాజ్, ప్రబోధించినా; ,,
తందనాన తందాన తందనానా ,,
తందనాన బై, దేవనందనానా ,,
సగుణాత్ముడే నిర్గుణబ్రహంబూ ,,
నామకుల గోత్రరూపారహితంబూ ,,
అంటరానితన మాత్మకు లేదంచూ ,,
రామకృష్ణ పరమహంస తెల్పినా ,,
తందనాన తందాన తందనానా ,,
తందనాన బై దేవనందనానా ,,
మానవజన్మ మతిదుర్లభమంచూ ,,
ఈశ్వర ధ్యానమున ముక్తిగలదంచూ ,,
ముక్తికి ప్రతిమానవు డర్హుడంచూ ,,

మానవులు పర బ్రహ్మ మూర్తులంచూ  తందాన
మానవాత్మకుచ్చ, నీచాలులేవంచూ  ,,
బ్రహ్మసమాజము నిర్మాణ మొనరించీ  ,,
రామమోహనా రాయలు తెల్పినా  ,,
సవర్ణహృదయాలు మారలేదయ్యా  ,,
అంటరాని తనమట్లే యుందయ్యా  ,,
మానవ మాత్రులై తిరుగాకుండాను  ,,
ఆ పేదవారలు పీడింప బడిరయ్యా !!  ,,

అస్పృశ్యతా మూల వినాశనంబూకూ  ,,
బానిసత్వమునుండి భారత ముక్తికీ  ,,
పూర్వప్రవక్తల మించిన దైవాంశన్  ,,
కారణజన్ముడు గాంధీదేవుండూ  ,,
సత్యాహింసా. సాయుధ వీరుండూ  ,,
విశ్వమానవ ప్రేమావతారుండూ  ,,
అవతారింప వలసీ వచ్చేరా!  ,,
తందదాన తందాన తందనానా  ,,
తందదాన బై దేవనందనానా  ,,

## —(మహాత్మగాంధి-అస్పృశ్యతా నివారణోద్యమము)—

(ఐదవ భాగము)

వెయ్యేండ్లుగా పర దేశాపు శత్రూలూ  తందాన
భారతదేశాన్ని పాడూచేయుటకూ,  ,,
భారత జాతీని క్రుంగా దీయుటకూ,  ,,
వేలసంఖ్యతో వచ్చీన తురకాలూ  ,,
తొమ్మిది కోట్లుగ పెరిగి పోవుటకూ :  ,,
నూర్లుగా వచ్చిన క్రైస్తవ మతస్థుల్  ,,
లక్షలూగా, వృద్ధీయగుటాకూ;  ,,

జాతిబలమంతా క్షీణించుటకూనూ తందాన
భారతీయులెల్ల బానిసలౌటాకూ ,,
అగ్రవర్ణులెల్ల రంధూలౌటాకూ ,,
మూలకారణం అస్పృశ్యతేయంచూ ,,
సత్యాహింస జ్ఞాన జ్యోతూలన్ ,,
నిర్వీర్యమై, నిద్ర నున్న జాతిన్ ,,
మేలుకొల్పెగా గాంధీ దేవుండూ! ,,
విద్యావిజ్ఞాన వినయ భాగ్యుండూ ,,
మూర్తీభవించిన ప్రేమా రూపుండూ ,,
పరమేశ్వరునీ విశ్వరూపంలో ,,
అస్పృశ్యతా, నిర్మూలనంబూకై ,,
ఆయన చేసీన ఉపవాసంబూలూ ,,
హరిజన నిధికై చేసీన త్యాగాలూ ,,
హరిజన వాడల్లో ఆదర్శ కర్మాలూ ,,
భారతేతిహాసమందునా భద్రింగా ,,
ఆచంద్రార్కము ఉండాగలవయ్యా! ,,
తంధనానతం దానతందనానా ,,
తందనాన బై దెవనందనానా ,,
భారత జాతీయోద్ధరణంబూకై ,,
నిర్మాణ కార్య, క్రిమమూ నిచ్చాడూ, ,,
అస్పృశ్యతా ని, వారణమందూలో ,,
రెండో ముఖ్యాం. శంబూగ దెలిపాడూ ,,
ఆయన యిచ్చీన యుపదేశంబూలూ ,,

* ....నిర్మాణ కార్యక్రమమూ ఆమలూలో తందాన
పెట్టూటయే అహింసా స్వాతంత్ర్యం; ,,
గ్రామోద్ధరణా, కార్యక్రమమూనా ,,
ఆర్థికసమత్వం, పరిశ్రమలూనూ ,,
వ్యక్తిగౌరవం, సర్వసమానత్వం ,,
వయోజన విద్య, ఇట్టి సమస్యాలూ ,,
పరిష్కృతమౌటకు అస్పృశ్యతా పీడ= ,,
క్రియా రూపాన నిర్మూలించాలీ ,,
ప్రత్యక్ష యీశ్వరోపాసన మిదియేనూ ,,
సత్యాహింసాల సాఫల్య మిదియేనూ ,,
పీడిత ప్రజా విముక్తి యిదియేనూ ,,
సవర్ణులెల్లా రీ కర్మోపాసానన్ ,,
చిత్తశుద్ధితోఁ జేయూచు వచ్చినా ,,
భారత జాతీ సంఘటితంబౌనూ ,,
నిజమైన జాతీయోద్ధరణంబౌనూ ,,
భారత స్వాతంత్ర్య, మజేయంబౌనూ ,,
అనుచూ మహో, ప్రబోధం చేశాడూ ,,
తందనాన తందాన తందనానా ,,
తందనాన బై దేవనందనానా ,,
చిరకాలమూనుండి సవర్ణజనులెల్లా ,,
హరిజనులాయెడలా జేసీనద్రోహాలూ ,,
‡ అపచారములకూ ప్రాయశ్చిత్తాలూ:— ,,
దినమ్రొక్క హరిజనున కాతిథ్య మివ్వాలీ ,,
తిండిపెట్టలేని పేదవారై తేనూ ,,

* గాంధీ "హరిజనోద్ధరణోపన్యాసాలు" శతకోపం "
‡ గాంధీ యుపన్యాసం 6-1-1947 (నౌకహాలీ)

భోజన సమయాన హరిజను చేతితో    తందాన
నీళ్లుత్రాగి వాని యెదుట భుజించాలీ;    ,,
దేవుని గుడిలోకి కలిసేపోవాలీ    ,,
హరిజనులాతో పూజచేయించాలీ    ,,
తీర్థ ప్రసాదాలు కలిసీ గ్రహించాలీ!    ,,
అందాఱూ వొక్క చెఱువును వాడాలీ    ,,
ఒక్క బావి నీటి నందారు త్రాగాలీ    ,,
ఊరికి వెలిమాల పల్లెలు పోవాలీ    ,,
గ్రామాలలో వార్ని వసియింపనియ్యాలీ    ,,
వారితో కలిసీ మెలిసీ యుండాలీ    ,,
వారి యార్థికా కష్టాలు బాపాలీ    ,,
'హీనుల'మను వారి దైన్యము బాపాలీ    ,,
క్రుంగి పోయిన వారి, ధైర్యము పెంచాలీ    ,,
ధనవంతులా వారు త్రాగూడూ మానూచూ    ,,
హరిజనులాచేత మానిపించాలీ    ,,
ధనికులు త్రాగిన హరిజనులు మానాలీ    ,,
నాగరకతను బోధించుచుండాలీ    ,,
నైటుస్కూళ్ళలో చదువులు చెప్పాలీ    ,,
సభ్యతగలా మాటలు నేర్పాలీ    ,,
సాంఘిక రీతులు వారికి నేర్పాలీ    ,,
యువకులా విద్యార్థు లీ పనిచేయాలీ    ,,

* "If the rich waste their money on drink, that us no reason for the poor Harijans to do likewise. There is no reason why any one should copy the evil habits of others. Drink wrought more havoc amongst the Harijans and labour classes than any other class of Society. Hence I specially appeal to the Harijans to give it up."

Gandhi — Prayer Speeches — Delhi Diary P. 142.

దరిద్రనారాయణ సేవచేయాలీ తందాన
నారాయణాంశాలుగా వారిఁ జూడాలీ ,,
తందనాన తం దాన తందనానా ,,
తందనాన బై దేవనందనానా ,,
ఈరీతి ఈశ్వర సేవా చేయుచో ,,
మనమై కల్పించుకొన్నట్టి కృత్రిమా ,,
కుల భేదపద్ధాలు తొలగిపోవూనూ: ,,
అస్పృశ్యతా రూపు, మాసీపోవూనూ: ,,
సవర్ణజనులాచే పీడింపబడుచుండీ ,,
పరమతములలోకి పోకుండా మిగిలీనా ,,
దాదాపెనిమిది కోట్లా అస్పృశ్యుల్ ,,
నిక్కమైన ఆదిహిందూ ప్రజలూగా ,,
నిజమైన పక్కా భారతీయులుగా ,,
మాతృదేశ భక్తి మానాని వీరులుగా ,,
చారిత్రక సత్యమ్ముఁ గ్రహియించీ ,,
భారతజాతీ యైక్యత మదినెంచీ ,,
ఏకైక బలయుత భారతజాతినీ ,,
నిర్మాణము చేసికొనవలె మనమెల్లా ,,
తందానో తందాన తందనానా ,,
తందనాన బై దేవనందనానా ,,

—(అస్పృశ్యతాచరణ - శిక్షాస్మృతి)—

ఈ రీతిగా హరిజనోద్ధరణంబుఁ తందాన
అస్పృశ్యతా నివారణోద్యమంబుఁ ,,
అమలు జరుపకున్న అమితాకష్టాలూ ,,
సవర్ణ జనములు సనాతనులెల్లా ,,
భూతలనరకము అనుభవింపగలరూ ,,

అనుచు మహాత్ముడు హెచ్చరించాడూ తందాన
రాబోవు కష్టాలు ముందే తెల్పాడూ ..
భారతపితా ఆదేశానుసారం ..
భారతరాజ్యాంగ చట్టంబునందూ ..
"అస్పృశ్యతా ని, వారణ"మను పేర ..
పదియేడవాంశము శాసింపబడినాదీ ..
అస్పృశ్యతాచరణ ఏవిధమైనానూ ..
శిక్షార్హమౌ నేరామగునయ్యా ..
చట్టశాశనంబు వినిపింతు వినుమయ్యా! ..
తందనానా తం దాన తందనానా ..
తందనాన బై దేవనందనానా ..

—( భారత రాజ్యాంగ చట్టము )—

"భారత రాజ్యాంగ శాసనము, మన భారతరాజ్యాంగ సభలో 26వ నవంబరు 1949 సం॥మున ఆమోదింపబడి, శాసింపబడి, అమలునకు తేబడినది. అందలి 14 వ నిబంధన:—

"శాసన సమక్షమందు సర్వసమానత్వము"

15 వ నిబంధన :-

"మతము, తెగ, వర్ణము, లింగము, లేక జన్మస్థానమును బట్టి విచక్షణ-నిషిదము"

17 వ శాసనము:-

"అస్పృశ్యత నిర్మూలింపబడినది. మఱియును. దాని ఆచరణ, ఏ రూపంలో నైనను నిషేధింపబడినది."

" అస్పృశ్యతనుండి ఉద్భవించునట్టి, ఏ అనర్హమైన చర్యయైనను శాసన ప్రకారము శిక్షార్హమైన నేరముగా నుండవలయును."అని; ఇదిఅస్పృశ్యతా నివారణ శాసనము శిక్షావిధులు శాసింపబడి యున్నవి.

—( సవర్ణులకు హితమైన హెచ్చరిక )—

కావున సవర్ణ సోదరులారా! తందానో దందానె తందనా॥
మెలకువగలిగీ మెలగండయ్యా ..
అశాస్త్రీయమౌ అస్పృశ్యతనూ ..
అన్యాయంబౌ అస్పృశ్యతనూ ..
నీతి దూరమౌ అస్పృశ్యతనూ ..
పశుప్రాయమౌ ఆస్పృశ్యతనూ ..
విషబీజంబౌ అస్పృశ్యనూ ..
మానహీనమౌ అస్పృశ్యతనూ ..
హృదయహీనమౌ అస్పృశ్యతనూ ..
ప్రేమశూన్యమౌ అస్పృశ్యతనూ ..
హింసాయుతమౌ అస్పృశ్యతనూ ..
ప్రాణఘాతమౌ అస్పృశ్యతనూ ..
హృదయములనుండి తోలండయ్యా ..
శిక్షలపాలూ గాకండయ్యా ..
మొండిపట్టుదల మానండయ్యా ..
మానవ ధర్మము గానండయ్యా ..
గడపల వరకే కులధర్మంబుల్ ..
కడపదాటితే సర్వసమత్వం ..
అలవాటు చేసికొనుడోయయ్యా ..
దేశకాల పాత్రములనుబట్టీ ..
కాల ప్రగతీ, బలమునుబట్టీ ..
ఆచార వ్యవహారము లెల్లన్ ..
ప్రాతధర్మ శాస్త్రాదులెల్లనూ ..
సంస్కరింపబడు చుండుట గనుడీ ..
మన వెంటను కాలంబునడువదూ ..

కాలము వెంటను మనము పోవలెన్   తందానో
ప్రకృతికి స్థిరరూపంబు లేదయా   ..
పరబ్రహ్మమే నిత్యమగునయా   ..
అంటరానితెర అస్తుతీయుచో   ..
"ఏక మేవాద్వితీయం బ్రహ్మం".   ..
మన సదాతన సంస్కృతి యిదియే   ..
ఉపనిషత్తులా సారంబిదియే   ..
నేరములులేక శిక్షలులేక సుఖముగ మనుడయ్యా తందానతాన
తందనానబై దేవనందనానా తందానతాన తానెతంనందనాన

వంత:- దివ్యమైన ప్రబోధం చేశావన్నయ్యా! పూర్వమత ప్రవక్తలు అంటరాని తన మన్యాయ మని చేసిన ప్రబోధాలు, మొన్నటి వరకూ మహాత్ముడు మనకిచ్చిన సందేశాలూ, నిర్మాణ కార్యక్రమం, హరిజనుల వట్టిపోయిన హృదయాలను చైతన్య వంతాలుగా నొనరించుటకై ఆయన చూపిన త్రోవలూ, హరిజనులయెడ అస్పృశ్యతను ఏ రూపంగా పాటించి వర్తించినసూ అది కఠిననేరం క్రిందికి తేబడి శిక్షార్హమగునని శాసించిన స్వతంత్ర భారతరాజ్యాంగ చట్ట శాసనమూ-ఇవన్నీ వినిపించి మా సవర్ణ జనులైన బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్ర వర్ణముల వారికెల్లరకు హెచ్చరిక కలిగించావు మరుపు రాకుండా! ఇకనైనా మనస్సులు మారకపోతే శిక్షలపాలై పశ్చాత్తాప పడవలసి వస్తుందని స్పష్టమయి, తెల్లమై పోయిందికూడా.

## —• సనాతనుల శంకలు - సమాధానములు •—

అయితే ఒక్క సంగతి. "స్వధర్మ నిధనం శ్రేయః పరధర్మభయావహమ్"అని గీతోపనిషత్తు ఒక ప్రక్కన చెప్పుచున్నది. ఇంకొక ప్రక్క 'హరిజనులు చాలఅనాచార అనాగరక లక్షణాలు కల్గియున్నారు ఎట్లాగా అనేదే, సనాతనుల మనే వారి శంక! ఏంసమాధాన మిస్తావు?

కథ:- అట్లాగా! ఆ గీతా వాక్యపరమార్థం గ్రహిస్తే-సందేహ నివారణమై తీరుతుంది. ఇదుగో విను.

తందానో-తానె తందనా - తందానో తానె తందనా
అన్నలార! వో యక్కల్లారా! ..
అయ్యలార! ఆచార్యుల్లారా! ..
పెద్దలార! వో పిన్నల్లారా! ..
ధర్మాధర్మ విజ్ఞానుల్లారా! ..
1. 'స్వధర్మపద' పర మార్థముగనుడీ ..
స్వధర్మమే మన ఆత్మ ధర్మమూ ..
ఆత్మధర్మమె అహింసాధర్మం ..
ఆత్మధర్మమే సర్వసమత్వం ..
సర్వమానవ సమానత్వం ..
గీతావాక్య సారంబిదియే ..
విద్యావినయ సంపన్నుండూ, ..
బ్రాహ్మణునందు, శ్వపాకునందు ..
గోవునందు మద గజంబునందు ..
కుక్కయందు మఱి కాకమునందు ..
సర్వసమత్వ విశాలదృష్టి ..
గలవాడే సార్థక పండితుడూ ..
అనుగీతార్థ ధర్మము వినుడీ ..
నిత్యమానవ వ్యవహారమునకు ..
శ్రేయస్కరమై శివంకరమై ..
వెలయునట్టిదే స్వధర్మంబూ ..
సనాతన సంస్కృతి యననిదియే ..
నవభారత రాజ్యాంగంబిదియే ..
నవభారత విధానంబిదియే ..

గాంధీజీ సందేశంబిదియే తందానో-తానె తందనా
సత్యాహింసల లక్ష్యంబిదియే ..
ఈ స్వధర్మా చరణమునందే ..
యావద్భారత శ్రేయస్సుందీ ..
సర్వస్వతంత్ర ప్రజారాజ్యం ..
నవభారత నిర్మాణ రహస్యం ..
అన్నలార స్వధర్మంబయ్యా ..

2. పరధర్మంబన అన్యాయంబూ ..
పరధర్మంబన అసమానత్వం ..
పరధర్మంబన హింసాకర్మం ..
పరధర్మంబన పాపకృత్యం ..
అధర్మమేగద పరధర్మంబూ ..
నీతిమాలిన పని యధర్మం ..
మానవత్వమూలేనిద ధర్మం ..
సాటిమానవ హింసాకర్మం ..

( సవర్ణుల కర్తవ్యం )

3 సవర్ణులైనా మన మెల్లరమూ ..
మానవ ధర్మం మంటగలిపీ ..
ఇంటబైట కుల తత్వం తెచ్చీ ..
కృత్రిమంబౌ అస్పృశ్యత ..
క్రూరాత్ములమై కల్పించితిమీ ..
సంఘ దూరులై యుండుటవల్లా ..
నాగరకత లేని, వారూ అయిరీ ..
సదాచారాలు ఎరుగారైరీ! ..
ఈ దుస్థితికీ కారకులెవరు! ..

సవర్ణజనులం మనమేకాదా!? తందనో-తానె తందనా
ఆదిహిందూ సోదరులాను ,,
ఆత్మీయులుగా ఆదరించి, ,,
వారికి నాగరకత బోధించీ ,,
సదాచారాలు ప్రబోధించీ ,,
సవర్ణ గ్రామాల నివసింపనిచ్చీ ,,
కష్టసుఖంబులపాలు గొనుచూ ,,
అంటరానిమాట అసలేలేక ,,
వారూమనమూ మన మందరమూ ,,
ఏకభారత జాతీయులముగా ,,
ప్రేమభావంబునగలిసీ మెలిసీ ,,
స్వతంత్ర భారత నైతిక బలమూ ,,
అజేయంబై ఆదర్శంబై ,,
చిరస్థాయిగా వర్ధిల్లునట్లు ,,
చేయుటే మన విధియంచూనూ ,,
పేదలపాలిటి పెన్నిధియైన ,,
దీనబాంధవుండు గాంధిబాపుజీ ,,
ఆదేశించిన సందేశంబూ ,,
అమృతమయమై అమలుననిల్చి ,,
స్వతంత్ర భారత రాజ్యంబునందు ,,
సర్వమానవ సౌభ్రాతృత్వం ,,
ఆ చంద్రార్కము వర్ధిల్లుగాక! ,,
జైభారతికీ జయమగుగాక! ,,
తందానో-తానె తందనా. తందానాన బై దేవతందనానా తందాన

---

# అనుబంధము

## హరిజనులు - దేవాలయ ప్రవేశార్హత

### —— నిషేధము మూఢాచారము ——

తందానో తం, దాన తందనానా - తందాన
రామరామ జై - రామారఘురామా - శ్రీరామా
తందనాన-జై-దేవ-నందనానా - తందాన.

కథ:— ఏమి తమ్ముడా ! నీశంకలన్నీ తీరినవా ? ఇంకా ఏదైన మిగిలివుందా ? "సంశయాత్మా వినశ్యతి" (సంశయాత్మగలవాడు వినాశముపొందును.) అనికేనోపనిషద్ చెబుతుంది. కావున త్వరగా అడుగు. లేదా, ఈ 'అస్పృశ్యతా నివారణ' కథకు స్వస్తి చెప్తానిక .

వంత:— ఆఁ!ఆఁ! ఆగుమాగుము. అన్నా! ఇంకొక్కటి చివరి శంకవుంది. అదీ మాసవర్ణుల్ని చాల బాధించేదే ? ఏమిటంటే? పవిత్రత, శుచిగల దేవాలయాల్లోకి సవర్ణులు తప్ప, పంచములు పోగూడదని శాస్త్రాలు నిషేధించాయంటారు. మఱి వాళ్లను మనగుళ్ల ల్లోకి రానియ్యడం పూజింపనియ్యడం పాపకరం కాదూ! దేవుడు మైల పడి పోడా మఱి ! అట్టి దేవుని మన మేలామ్రొక్కడం! కర్మం!

కథ:- తందానో తం, దానతందనానా తందాన
'జంతూనాం నరజన్మ దుర్లభమిదమ్' ,,
ప్రాణుల్లో నర జన్మ దుర్లభంబూ ,,
అని శాస్త్రాలు ఘోషించుచున్నాయీ ,,
ధర్మార్థ, కామ మోక్షంబులను నాల్గూ ,,
పురుషార్థములన్, నరుడు సాధించాలీ ,,
సకల శాస్త్ర సమ్మతంబిది వినుమయ్యా ,,

ఈనాల్గూ ప్రతినరుని జన్మహక్కుల్ తందాన
జాతి, మత, కులముల కీడ తావేదీ? ,,
మోక్షసాధనకూ భక్తిజ్ఞానాల్ రెండే ,,
అగ్రివర్ణులాకు జ్ఞాన కర్మయోగాల్ ,,
పామరనరులాకు సగుణారాధనమూ ,,
సగుణారాధనే విగ్రహారాధనమూ ,,
పామర జనులాకే గుడులంచు వెలసేగా ,,
సత్యజ్ఞానానంద దేవూని, జ్ఞానూలూ ,,
హృదయంబులాలోనె ధ్యానించి తరియింత్రూ ,,
* దేహమేవారికి దేవాలయమయ్యా ! ,,
మూర్తిపూజవార్కి వ్యర్థంబగు గాదా ! ,,
ఆచార్య మనీషా పంచకం - వింటివిగా ,,
బ్రహ్మంబు నెఱిగినా - బ్రాహ్మణజాతులకూ ,,
మూర్తిపూజ అసలే వలదనున్ గ్రంధాలూ ,,
జ్ఞాన హీనులైన పామర నరులాకే ,,
మూర్తుల గుళ్ళన్నీ ఉద్దేశింపబడెరా ,,
అపవిత్రులన్ పవి, త్రులఁజేయున వెగుళ్ళూ ,,
పవిత్రులైనట్టి బ్రాహ్మల కవ్వేలా ,,
హరిజనాదుల అర్చనంబున కర్హంబులూ ,,

---

* 1. దేహో దేవాలయ ప్రోక్తో-జీవః దేవః సనాతనః
జ్ఞాననిర్మధనాభ్యాసాత్ - సోహం భావేనపూరయేత్॥ (ఉత్తరగీతా)

2. "ఆత్మాత్వం.........శరీరం గృహమ్.... ..." (శంకరాచార్య మానసికపూజా)

† 1. శివమాత్మని పశ్యంతి, ప్రతిమాసు నయోగినః
అజ్ఞానాం భావనార్ధాయ. ప్రతిమాః పరికల్పితాః॥ (స్కాందపురాణము)

2. యోమాం సర్వేషు భూతేషు - సంతమాత్మాన మీశ్వరమ్
హిత్వాఽర్చాంభజతే మౌఢ్యాత్.......॥ (మహాభాగవతం)

మూఢభక్తి కన్న దిక్కేది మాలలకూ తందాన
పతిత పావనమూర్తి పతితులౌ హరిజనులన్ ,,
పావనులాజేయుగదరా తప్పేమిదా ! ,,
హరిజనులే పూర్తి పామరులగుటాచే ,,
హరిహరుల గుళ్ళల్లో అర్చింప నర్హులూ ,,
గుడులన్ని సమిష్టి పూజామందిరంబుల్ ,,
హరిజనుల కైంకర్యములకూ యోగ్యంబుల్, ,,
అట్టిచో హరిజనుల నిషేధించుటేలా? ,,
మాలలు పూజింప దేవుడు మైలౌనా ? ,,
సహజ నిష్కళంక సద్రూపుడు కాడా ! ,,
పూర్వాత్పూర్వాలు శ్రుతిస్మృతులల్లో ,,
ఇట్టి నిషేధాలు లేనేలేవయ్యా ,,
విగ్రహారాధన పేరే లేదయ్యా ,,
మూర్త్యోపాసన నిరసింపబడెనయ్యా ,,
నామరూప రహితు డీశ్వరుడగునంచూ ,,
సర్వభూతాంత, ర్యామి దేవుడంచూ ,,
సర్వవ్యాపీ, సర్వాత్ముడగునంచూ ,,
శ్రుత్యాదిగ్రంధాలు నిరూపించెనయ్యా ,,
చాలాతరువాత పురాణ గ్రంధాల్లో ,,
పామరజనులాకై మూర్తిపూజచెప్పె ,,
వాటిలో నెక్కడా నిషెధాలు లేవూ ,,
పామర జనముల సమిష్టి పూజాకై ,,
హరిజన ప్రవేశ ముద్దెశింపబడెరా ,,
ఆదె వాలయ స్థాపకులైనానూ ,,
నియమింపలేదయ్య నిషెధంబులన్ ,,
కొన్ని ప్రమాణాలు చెప్పెదవినుమయ్యా ,,

## * కాశీ సనాతన మహాసభ - హరిజన దేవాలయ ప్రవేశ చర్చ

—( మాలవ్యా – గాంధి )—

మాల మాదిగలకు ఆలయ ప్రవేశం    తందాన
శాస్త్రిలు నిషేధించా యటంచూ    ,,
పలువురు వాదింప గాంధిమహాత్ముండూ    ,,
కాశీసనాతన ధర్మమండలీకీ    ,,
అధ్యక్షుండౌ మాలవ్యాగారీ    ,,
పర్యవేక్షణలో మహాసభనంత    ,,
సకల పక్ష మహాపండితుల రావించి    ,,
ఆచార్యదుద్ర అధ్యక్షత నొక్క    ,,
బ్రహ్మాండమైనట్టి సనాతన ధర్మ    ,,
మహాసభ కొన్ని, దినములు జరిపించెన్    ,,
విపులచర్చలుచేసి, తీర్మానించి రిట్లూ :—    ,,
(1) హరిజనుల కాలయ ప్రవేశ నిషేధం    ,,
ఏశాస్త్రములందు లేనేలేదంచూ    ,,
(2) అస్పృశ్యతయు అశాస్త్రీయంబు    ,,
అనుచు తీర్మానించిరి గనుమయ్యా !    ,,

---

* ఆలయ స్థాపకులుగాని, శాస్త్రిలుగాని హరిజన దేవాలయ ప్రవేశం నిషేధించినట్లు ఎక్కడా నిదర్శనాలు లేవు. కొందరు శాస్త్రిలలో నిషేధించిరని చెప్పగా గాంధి మహాత్ముడు, కాశీసనాతన ధర్మమహామండలి అధ్యక్షులగు శ్రీ పండిత మ.మో. మాలవ్యాగారి పర్యవేక్షణక్రింద, ఆచార్య రుద్ర అధ్యక్షతను అన్ని పక్షాల పండితులసభ నిందుగూర్చి జరిపించిరి కొన్నిరోజులు విపులచర్చ జరిగి, తుదకు "హరిజనుల దేవాలయ ప్రవేశము శాస్త్రనిషిద్ధముకాదు. అస్పృశ్యత శాస్త్ర సమ్మతము కాదు;" అని సభవారు తీర్మానించి స్థిరపరిచినారు." గాంధిచరిత్రము-అధ్యా-హరిజనోద్ధరణ. (కొ. శఠకోపం)

ఆనాటినుండీ గాంధి బాపూజీ తందాన
ఆలయాల్లోకీ హరిజన ప్రవేశం ,,
సప్రమాణంబుగా ప్రోత్సాహించెనూ ,,
తందానో తం, దాన తందనాన ,,

—( శ్రీరామానుజ దేశికులు — మాలమాదిగలు-దేవాలయ ప్రవేశాధికార ప్రదానం)—

వంత:—అన్నయ్యా! గాంధీగారు, కాశీ క్షేత్రంలో సర్వపక్ష సనాతన మహాపండిత సభను, శ్రీమాలవ్యాగారి పర్యవేక్షణ క్రింద చేయించి, హరిజనులకు దేవాలయ ప్రవేశ నిషేధం అశాస్త్రీయమని నిరూపించి వేశారంటివి. అయితే యిది మొన్నమొన్నటి మాట! పూర్వప్రవక్తలెవరైనా హరిజనులను సవర్ణుల దేవాలయాల్లోకి రానిచ్చినట్లు ఎక్కడనైనా గ్రంథాధారాలున్నాయా? అట్లుంటే నాతుది శంక తీరిపోతుంది ముమ్మాటికీ.

ర:— వినరా తమ్ముడ వీనులలరగా - తందానో తందాన తందనా
* తిరునారాయణ క్షేత్రమునందూ ,,
రామానుజునకు బౌద్ధశ్రవణులకు ,,
వాద ప్రతివాదంబులు జరిగెన్ ,,
రామానుజు గెల్వలేక బౌద్ధుల్ ,,
వైష్ణవ గురులకు అపాయంబును ,,
చేయసిద్ధపడు సమయమునందున్ ,,
స్వామియు మాల మాదిగలైన ,,
ఆదిహిందువుల బురికొల్పివేసెన్ ,,

* చూడు:— 'ఆచార్య రత్నహారం'
'ఆంధ్రుల చరిత్ర — సంపు. ౭, పుట 10. (చరిత్ర చతురానన)

బౌద్ధులబట్టి పారదోలగా     తందానో తందాన తందనా
ఆజ్ఞనిచ్చుటఁ వారప్లేగి     ,,
బౌద్ధుల బెక్కుర బారదోలిరి     ,,
స్వాములవారికి మ్రొక్కవచ్చిరి     ,,
అయ్యుపకారమునకు బ్రసన్నుడై     ,,
దేశిక స్వామియు పంచమజాతికి     ,,
తిరునారాయణ నవరాత్రులలో     ,,
ప్రతివర్షంబును కడపటి మూడూ     ,,
దివసములందూ బలిపీఠంబు     ,,
వఱకుపోయి స్వయముగ పూజాదుల్     ,,
శాశ్వతంబుగా జేసికొండని     ,,
శాసన మిచ్చెఁ కలదునేటికీ     ,,
తందానో తందాన తందనా     ,,
ఇంకో ప్రమాణం వినర తమ్ముడా     ,,
* దేశికుండు సంపత్కుమారుతో     ,,
ఢిల్లీనగరమునుండి వెడలియూ     ,,
వచ్చుచుండగా దోపిడికాండ్రు     ,,
దేశికస్వామిని చిక్కులబెట్టఁ     ,,
మాలమాదిగల సాయముతోడఁ     ,,
నిరపాయుండై  వెడలిపోయెను     ,,
సహాయపడినా పంచమ జాతిని     ,,
అశీర్వదించి దేశికస్వామీ     ,,
మేలుకోట క్షేత్రంబున నెపుడూ     ,,

---

* చూడు : (1) ఆంధ్రుల చరిత్ర, సంపు. 2, పుట 11.     (చరిత్రచతురానన)

(2) The Life and teachings of Sri Ramanuja by C. R. Srinivasa Iyyangar P. 224.

ఆలయ ప్రవేశ స్వాతంత్ర్యంబున్ తందానో తందాన తందనా
కైంకర్యాదుల కధికారంబున్ ,,
ప్రసాదించిరీ మాలలకపుడు. ,,
మేలుగోటలో మాత్రమెగాక ,,
బేలూరీ శ్రీరంగని గుడిలో ,,
వార్షికోత్సవములలొ నొక రోజు ,,
పూజాస్వాతంత్ర్యము మాలలకు ,,
ప్రసాదించెరా దేశికస్వామీ ,,

—— పూర్వ దురాచారాల సంస్కరణ ——

శా స్త్ర స మ్మ త ము

తందానో తందానె తందనా — తందానో తందాన తందనా
కావున సారాంశంబును వినుమా ,,
సహగమనంబూ, బాల్యవివాహోల్ ,,
గోవధ గోమాంసంబు దినుటయూ ,,
నరబలియును, వ్యభిచార కర్మయుఙ్ ,,
మొదల్గాగ పలు దురాచారముల్ ,,
తగునిషేధముల్ పొందినట్లుగా ,,
హైందవజాతికి వేరుపురుగునా ,,
అస్పృశ్యతనూ మూలమట్టముగ ,,
రూపుమాపుట క్షేమముగదరా ,,
ముప్పదియైదుకోట్ల భారత ,,
జాతి బాగుపడుగదర తమ్ముడా ,,
సవర్ణ జనులకు హెచ్చరిక యిదే ,,
అగ్రవర్ణులకు హెచ్చరిక యిదే ,,

* పూర్వ దురాచారంబు లెప్పుడు తందాన
కాలప్రగతికి పనికి రానిచో ,,
దేశసాత్రములు గాకుండినచో ,,
తగిన రీతిగా సంస్కరణంబున్ ,,
పొందవలయుట శాస్త్రీయమయా ,,
తందానో తందాన తందనా ,,

—* ఫ ల శ్రు తి *—

'అస్పృశ్యతా నివారణంబను' తందాన
ఈవిమర్శన గేయము నెపుడూ ,,
విన్నవారును చదివి వారూ ,,
లోకజ్ఞానము సృష్టిసత్యమున్ ,,
భూతదయయు, ప్రేమానుభూతియు ,,
సాంఘిక సేవాగలిగి ఎల్లెడ ,,
భారతమాతకు సుపుత్రులౌచు ,,
అంటరాని తనమనునది లేక ,,
ఆదిహిందువుల గౌరవించుచు ,,
గాఢసంఘటిత భారతంబునా ,,
ఆచంద్రార్కము మనుదురు గాత ,,
తందానో తందాన తందనా-తందనానతానా తందానెతాన తానెతందనానె
తందనా జై దేవనందనానా తందాన తాన రాజనందనాన॥

— జై హింద్ —

ఇది శ్రీశాలంకాయనసగోత్ర పవిత్ర, పట్నహాస్త్రైయోగ కులాలంకార,
శ్రీనాంచారాంబా సూరశర్మ గర్భ శుక్తిముక్తాఫల, ఓగిరాల సుబ్బారాయ విరచితము.
స్వస్తి శ్రీ.

* "అస్వర్గ్యం లోకవిద్విష్టం, ధర్మ్యమప్యాచరేన్నతు
ఇమాన్ ధర్మాన్ కలియుగే వర్జ్యానాహుర్మనీషిణః॥ (బృహన్నారదీయం)